# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 23 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 12


## సుపరిపాలన అంటే చంద్రబాబు పాలనే



ఎమ్మెల్యే బండారు శ్రావణి

**గార్లదిన్నె సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** నార్పల మండలంలోని చామలూరు గ్రామం నందు జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని ఎమ్మెల్యే ఉపాధి హామీ పథకం పనులు కింద చామలూరు గ్రామంలో 250 మీటర్ల సిసి రోడ్లు అభివృద్ధి పనులు సంబంధించిన

మిగతా2లో

## రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తుంది



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి సవితమ్మ గోరంట్ల మండల పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొనటానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆదివారం మండల వ్యాప్తంగా మూడవరోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంత్రి సవిత మ్మ గోరంట్ల పట్టణంలో కూటమి నాయకులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మకు టిడిపి జనసేన బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అధికారులు, సచివాలయసిబ్బంది హాజరయ్యారు

- ✦ కూటమి ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ✦ ఎన్‌డిఏ ప్రభుత్వం వంద రోజుల్లో విప్లవాత్మక నిర్ణయాలు
- ✦ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

**గోరంట్ల సెప్టెంబర్22 మనంన్యూస్ :** ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన దృష్ట్యా ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాల గురించి తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రోజు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ 4000కి పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని, సున్నా వడ్డీ రుణాలు, ఉచిత గ్యాస్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం తదితర సూపర్ లో ప్రవేశపెట్టనున్నారని, గ్రామాలలో సిసి రోడ్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం, మెగా డీఎస్సీ,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసే ఆర్థిక సంక్షోభంలో నెట్టేసిందని, ఖజానాలో పైసా మిగలకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి ఉన్నప్పటికీ

మిగతా2లో




## జిల్లాకు అదనపు నీటిని తీసుకొచ్చేందుకు కృషి

✦ జీడిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్



**బెలుగుప్పసెప్టెంబర్ 22 మనంన్యూస్ :** హంద్రీనీవా నుంచి జిల్లాకు అదనపు నీటిని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్యపన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ ను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీటిని అందించే ప్రధాన కాలువగా ఉన్న హంద్రీనీవా కాలవపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన చేపట్టడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాల పంప్ హౌస్ పరిశీలించినతర్వాత జీడిపల్లి జలాశయాన్ని పరిశీలిస్తారన్నారు. హంద్రీనీవాలో ఇంతకుముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆరు పంపులు పనిచేసేలా చేసామని, ఇప్పుడు 12 పంపులు పనిచేసి అదనంగా జిల్లాకు నీటిని తీసుకువచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి అవగాహన పెంచుకునే దిశగా జల వనరుల శాఖ మంత్రి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం జిల్లా కేంద్రంలో అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాకు

మిగతా2లో

## అనంతను జల్లెడ పట్టిన పోలీసులు

**అనంతపురం సెప్టెంబర్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజాము నుండి పోలీసుల ముమ్మర తనిఖీలు చేపట్టారు. నగరంలోని పలు ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి ఇళ్లను సోదా చేశారు.అనంతను ప్రశాంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీపి. జగదీష్ కోరారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో,

### విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పాత నేరస్తుల రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు. అక్రమ మద్యం విక్రయించే నివాసాలను,అనుమాన స్పద వ్యక్తుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలతో పోలీసులు మమేకమయ్యారు. వారితో కలిసి గ్రామ సభలు నిర్వహించారు.గొడవలు,అల్లర్ల జోలికి వెళ్లొద్దని,జీవితాలునాశనంచేసుకోవద్దని పోలీసులుసూచించారు.ఎలాంటి అల్లర్లు, గొడవలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా

మిగతా2లో



### హాస్టల్ విద్యార్థులకు

## నాణ్యమైన భోజనం అందించాలి

బీసీ బాలికల హాస్టల్‌ను తనిఖ చేసిన మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం, సెప్టెంబర్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి సవితమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు ఆదివారం ఆకస్మికంగాతనిఖీచేశారు. నగరంలోని అరవింద్ నగర్‌లో ఉన్న బీసీ వసతి గృహానికి నేరుగా మంత్రి, ఎమ్మెల్యే వెళ్లారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. వసతి గృహంలో పరిస్థితిని పరిశీలించిన తర్వాత నిర్వాహకులకు, అక్కడి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఈ సందర్భంగా వారు సూచించారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి హాస్టల్ ను తనిఖీ చేస్తామని ఎక్కడ చిన్న లోపం ఉన్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. పేద పిల్లలు చదువుకునే హాస్టల్స్ లో వారికి భోజనం సక్రమంగా అందించాలని ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి వారికి అందాలని దగ్గుపాటి అన్నారు.



## సుపరిపాలన అంటే చంద్రబాబు పాలనే

శిలాఫలకము ప్రారంభించారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద కేసేపల్లి,దుగుమర్రి గ్రామపంచాయతీలకు 2 ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఐ.సి.డి.ఎస్ కార్యక్రమం భాగంగా నిర్వహించిన అన్న ప్రాసన కార్యక్రమంకు హాజరైనారు. నియోజకవర్గ రైతుల,ప్రజల సాగునీరు తాగునీరు అవసరాల కోసం 10 రోజులు ముందే హెచ్.ఎల్.సి. కెనాల్ కు నీరు విడుదల చేస్తున్నామని తెలిపారు.ఇదే చామలూరు గ్రామంలో గత ప్రభుత్వంలో కనీసం ఒక ఇటుక కూడా వేయలేదు కానీ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినినా 100 రోజులోన్నే కొత్త సీసీ రోడ్డు పనులకు నిధులు విడుదల చేసాం అని తెలిపారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కానీ ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి హర్షం చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు.

## జిల్లాకు అదనపు నీటిని తీసుకొచ్చేందుకు కృషి

ఏ రకంగా నీటిని అందించాలి, సత్వరంగా అన్ని ప్రాజెక్టులను ఏ రకంగా పూర్తి చేయాలి అనేదానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే మంత్రి పర్యటన చేయడం జరుగుతోందన్నారు. ప్రధానంగా ఉరవకొండ నియోజకవర్గానికి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇరిగేషన్ మంత్రిని పర్యటనకు తీసుకురావడం జరిగిందని, 2014లో కూడా జల వనరుల శాఖ మంత్రి దేవనేని ఉమామహేశ్వరరావుని పర్యటనకు తీసుకురావడం జరిగిందని, ఒక పంపు నడిచే దగ్గర నుంచి 6 పంపులు నడిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికి హంద్రీనీవాలో ఆరు పంపులు మాత్రమే నడుస్తున్నాయని, గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందని, ఒక కిలోమీటర్ కాలువను కూడా తవ్విన పాపాన పోలేదన్నారు. తాము మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే జల వనరుల శాఖ మంత్రిని జీడిపల్లి జలాశయాన్ని పరిశీలించాలని ఆహ్వానించడం జరిగిందని, మంత్రి పర్యటన జిల్లాకు మంచి జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నాయుడు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతను జల్లెడ పట్టిన పోలీసులు

జీవిం చాలని ప్రజానీకానికి పోలీసులు అవగాహన కల్పించారు. గ్రామాల్లో సమస్యాత్మకమైన వ్యక్తుల పట్ల పోలీసుల నిఘా కొనసాగుతుందన్నారు. నాటు సారా స్థావరాలు సారా అమ్మే వారి ఇళ్లను, వెటకొడవళ్లను, కత్తులను మరే ఇతర చట్ట వ్యతిరేక ఆయుధాలను కలిగియున్న వారి ఇళ్లను, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులను చట్టం వదిలి పెట్టదన్నారు. అక్రమ ఆయుధాలు వ్యాపారాలు కట్టి పెట్టాలని హెచ్చరికలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలు, బెదిరింపులు, సామాన్యులను ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై క్రిమినల్ కేసు లు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అక్రమ వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.గాంజ, బెల్ట్ షాప్ స్థావరాలు తదితర వాటిపై దాడులు చేయడం జరిగిందన్నారు.అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.కళ్యాణదుర్గం, రాయదుర్గం పరిసర ప్రాంతాలలో టెట్రా పాకెట్స్ అమ్ముతున్న వారిని పట్టుకొని నిర్వహకుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తుంది

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలుశ్రమిస్తున్నారని, ఇందులో భాగంగానే గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థనునిర్వీర్యంచేసిందని,పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి పంచాయతీ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేసి కేంద్రం నుండి పంచాయతీలకు ప్రత్యేక నిధులు తెచ్చి పంచాయతీ వ్యవస్థను బలపరచి సర్పంచులకు గుర్తింపు తెచ్చారని సవితమ్మ తెలిపారు.టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడు

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**నల్లమాడ సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి గా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గంలోని నల్ల మాడ మండలం వెళ్ళ మద్ది పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని వెల్లడించారు.వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గత ఐదేళ్లలో జగన్ ఒక ఉద్యోగం ఒక పరిశ్రమ ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ నన్ను తీసుకొచ్చి ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు అతి త్వరలో నియోజకవర్గంలోని కొత్తచెరువు ఓడి చెరువు నల్లమాడ అమడుగురు బుక్కపట్నం మండలాల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని తెలిపారు. నల్లమడ మండలానికి ప్రస్తుతం 3 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు చేశామని చెప్పారు.

**దీపావళికి మహిళకు ఉచిత గ్యాస్ : మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

దీపావళి పండుగకు మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని అన్నారు. నియోజకవర్గంలో ని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే పల్లె సింధూర



రెడ్డి అమరరాజా బ్యాటరీ యాజమాన్యంతో మాట్లాడి ఇప్పటికే 102 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు జగన్ ఒక పైసా నిధులు మంజూరు చేయకుండా పక్కదారి పట్టించి గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. పంచాయతీలు జగన్ పాలనలో పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం లో ముఖ్య మంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో రూ. 1452 మంజూరు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే తమ ధ్యేయం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్స్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి ఇంటింటికి తిరిగి అతికించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి నల్లమాడ మండలం ప్రజలు అందించిన లక్షా 85 వేలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల కన్వీనర్ మైలే శివ శంకర్ అందజేశారు. విశ్రాంత ఆర్డీవో రామ్మూర్తి 50,000 విరాళం మాజీ మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ మీనాక్షి ,సర్పంచ్ బొజ్జే నాయక్ ,తాహాసిల్దార్ రంగనాయకులు ఎంపీడీవో కొండన్న, అధికారులు, టీడీపీ,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ...

– బలరాం గుప్తాను అభినందించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ...






**గోరంట్ల,సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని శ్రీ వాసవి మహల్ నందు ఆదివారంఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్తా ఆధ్వర్యంలో తల్లిదండ్రులు శ్రీమతి వెంకట లక్ష్మమ్మ నూకల ఈశ్వరయ్య గుప్తా గార్ల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో యాస్టర్ ఆర్ వి హాస్పిటల్ జెపి నగర్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హాజరయ్యారు, మంత్రి చేతుల మీదుగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు, ఈ సందర్భంగా ,వైద్య శిబిరం లో గుండెకు సంబంధించి, నరములకు, ఎముకలకు, సాధారణ, ఆరోగ్య సమస్యలు, స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, కంటి సంబంధిత వ్యాధులు, ఈఎన్‌టి సమస్యలు సంబ ంధించి, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ శ్రీనివాస్ లీడ్, మరియు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ కె.ఆర్ శ్యాంసుందర్ స్పైన్ సర్జన్ కన్సల్టెంట్ న్యూరో సర్జరీ డాక్టర్ యాదూ కే లోక్ నాథ్ ల 32 మంది వైద్య బృందం హాజరై పరీక్షలు నిర్వహించారు,



మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బలరాం గుప్తా చాలా మంచి కార్యక్రమం చేపట్టారని అభినందించారు, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఎలక్షన్ల ముందు గోరంట్ల మండలంలో సమయం తక్కువ ఉండటం వలన ఇంటింటికి తిరగలేక పోయాను, అయినా గోరంట్ల మండలంలో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గోరంట్ల మం డల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సవితమ్మకు శ్రీ ఆర్యవైశ్య సంఘం తరపున శాలువా పూలమాలతో సన్మానించారు.అనంతరం మంత్రి సవితమ్మ మెడికల్ క్యాంప్‌నిర్వహిస్తున్న బలరాం గుప్తాను అభినందిస్తూ శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు,వైద్య సిబ్బ ం ది,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు, నాయకులు - పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు**

**అనంతపురం, సెప్టెంబర్ 22 మనం ప్రతినిధి :** ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అన్ని మండలాల్లో పరిటాల అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఎక్కడికక్కడ వేడుకలు నిర్వహించారు. కేక్ లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

బత్తలపల్లి మండలంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా, మరికొన్నిచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాల విద్యార్థినుల సౌకర్యం కోసం దాతల సహకారంతో ఒక లక్ష రూపాయల విలువైన టీవీ, గ్యాస్ స్టవ్‌లను పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా పాల్గొన్నారు. విద్యార్థుల సమక్షంలో శ్రీరామ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆతర్వాత వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ధర్మవరం, రాప్తాడు రెండు నియోజకవర్గాల్లో కూటమి గెలుపులో శ్రీరామ్ కీలక పాత్ర వహించారన్నారు. ఆయన నాయకత్వంలో రెండు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

- **ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
- **కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే**
- **ధైర్యంగా ఉండాలని.. అండగా ఉంటానని భరోసా**



**అనంతపురం, సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుల కుటుంబాలకు.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి సమీపంలో లారీని ఇన్నోవా వాహనం ఢీకొన్న సంఘటనలో నలుగురు యువకులు అక్కడక్కడే మృతి చెందారు. మృతులంతా అనంతపురం నగరంలోని నారాయణపురం పంచాయితీకి చెందిన వారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆధైర్య పడవద్దని అండగా ఉంటామని.. భరోసా ఇచ్చారు. మరోవైపు రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందన్న విషయంపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం వెంటనే పూర్తి చేసి.. కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించాలని దగ్గుపాటి సూచించారు. అంత్యక్రియల కోసం భాధిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించారు. అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్తూ.. ఇలా టిడిపి కార్యకర్తలు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందాల్సిన సాయాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. వారి కుటుంబాలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఏపీటీఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం

**అనంతపురం, సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** స్థానిక ఉపాధ్యాయ భవన్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) 80 వసంతాల 20వ అనంతపురం జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం అయ్యాయి. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస నాయక్ నేతృత్వంలో జెండా వందనంతో, అతిథుల ఆహ్వానంతో సభ ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ బాలసుబ్రమణ్యం 'ఉపాధ్యాయ అస్తిత్వం - నాడు.. నేడు' అనే అంశంపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు అనధికార శాసనకర్త అని, ఉపాధ్యాయుడు మీద నమ్మకంతోనే ఈ దేశం ముందుకు అడుగులేస్తోందని తరగతి గది ఏ దేశానికైనా ఎనలేని పెట్టుబడి అని ,ప్రభుత్వ బడి ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రభుత్వ బడులు ప్రజలవి, ప్రైవేటు బడులు వ్యక్తులవి, ప్రజల బడులను కాపాడాలని, దళిత బహుజనుల పిల్లల విద్యా నిలయాలు నిరాదరణకు గురవుతున్నాయని, వాటిని కాపాడడంలో ఏపీటీఎఫ్ లాంటి ఉద్యమ సంస్థలు ఎంతో అవసరమని, ఉపాధ్యాయులు మరో బ్రహ్మలని, సమాజ నిర్మాతలని కొనియాడారు. అనంతరం మరొక ముఖ్యఅతిథి డాక్టర్ రవి శ్రీనివాస్ 'పిల్లల్లో విపరీత ధోరణిలో' అనే అంశంపై మాట్లాడుతూ.. బాల్యం చాలా విలువైందని, అయితే ఆ బాల్యం నైతిక విలువలతో కూడిన వికాసం జరగాలని, టీవీ, సీరియల్‌లో, మొబైల్‌ఫోన్ తదితర అంశాలు బాల్యాన్ని విపరీత ధోరణులు వైపు తీసుకెళుతున్నాయని, దాని నుండి భావి భారత భాగ్యవిధాతలైన విద్యార్థులను కాపాడడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల పిల్లలను మెరుగైన జీవితం వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకొని ఈ దేశంలో సమాజ నాయకులు, ఉపాధ్యాయులు అనే గౌరవాన్ని నిలబెట్టుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యమాన్ని పెడ ధోరణి పట్టించే రాజకీయ పార్టీల మాయలో ఉపాధ్యాయులు పడరాదని, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని వివరించారు. 80 ఏళ్ల క్రితం ప్రారంభమై నిరంతరం ఉపాధ్యాయ సంక్షేమంతో పాటు విద్యావ్యాప్తి, సమాజ శ్రేయస్సు లక్ష్యాలుగా ముందుకు సాగుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్రంలో పోరాట సంఘంగా ముందు వరుసలో ఉందని, అక్టోబర్ 6,7,8 తేదీల్లో విజయ నగరంలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వివిధ మండలాల ఫెడరేషన్ మిత్రులకు ఏపీటీఎఫ్-1938 అనంతపురం జిల్లా శాఖ తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా మహాసభలో పలు తీర్మానాలు చేశారు. దుర్మార్గమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పునరుద్దరించాలని, ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పీఆర్సీ కమిటీని నియమించాలని, వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు వరప్రసాద్, ఐఫియా కమిటీ సభ్యులు సత్యప్రసాద్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు వెంకటరెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, అసోసియేట్ అధ్యక్షులు పోతులయ్య, అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు అశోక్ నాయక్, ఏపీటీఎఫ్ 1938 సీనియర్ ఉద్యమకారులు గంధం శ్రీనివాసులు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే శ్రావణిని కలిసిన

# బీజేపీ నాయకులు గంగా రాజేశ్



**అనంతపురం, సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిని ఆదివారం అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు గంగా రాజేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు, పుట్లూరు, శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాల్లోని పలు సమస్యలపై చర్చించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిని కలిసినట్లు గంగా రాజేశ్ తెలిపారు.


ఎమ్మెల్యే శ్రావణితో చర్చిస్తున్న బీజేపీ నాయకులు గంగా రాజేశ్

# ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం




**అనంతపురం, సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు భరద్వాజ గోత్రం కీర్తిశేషులు రమణిబాబా ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి వారి శిష్యులు సరళ, మోహన్ రెడ్డి, శ్రీవాణి, విజయ భాస్కర్‌రెడ్డి సహకరించారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం అన్నారు. దాదాపు 200 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, రవికుమార్ మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన డాక్టర్ల నిరసన దీక్ష

**జీవో నెం.85ని వెంటనే రద్దు పరచాలి**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు**

**అనంతపురం, సెప్టెంబర్ 22 మనం ప్రతినిధి :** ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 85కి వ్యతిరేకంగా అనంతపురం జిల్లాలో 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులు గత ఆరు రోజులుగా తమ విధులను బహిష్కరించి.. తమకు వ్యతిరేకంగా ఉన్న జీఓ నెంబర్ 85ని రద్దు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో జిల్లాలోని 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న 110 మంది ప్రభుత్వ వైద్యులు పాల్గొని జీవో నెంబర్ 85 రద్దు చేయాలని, ఇతర సమస్యలైన టైం బాండ్ ట్రైబల్, ప్రమోషన్లు, ట్రైబల్, ఎఫ్‌డిపి అలవెన్స్ కోసం, 2020 బ్యాచ్ నోషనల్ ఇంక్రిమెంట్ కోసం జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రంలో తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తపరిచారు. నిరసన కార్యక్రమానికి వైద్య శాఖ వివిధ సంఘాలు మద్దతు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు ఒప్పుకునే వరకు చేస్తామని వారు తెలిపారు.

# ప్రతి పేదవారికి మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలను అందించడమే తన ప్రధాన ధ్యేయం



## రూ 50లక్షలతో అదనపు గదులు నిర్మాణంకు భూమి పూజ - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**అగళి(మడకశిర), సెప్టెంబర్ 22, మనంన్యూస్:** ప్రతి పేదవారికి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్యసేవలు అందేవిదంగా కృషి చేయడమే తన ప్రధాన ద్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మండలకేంద్రమైన అగళి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే దానిలో బాగంగానే రూ 50లక్షలు నిధులతో అదనపు భవనాలు నిర్మాణంనకు ఆదివారం ఆయనతో పాటు స్థానిక జడ్పీటీసీ ఉమేష్ ఆచారి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తదితరులు కలసి భూమిపూజచేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వైద్యులు అందు బాటులో ఉండి పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. నియోజకవర్గంలో చాలామంది కూలీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆస్పత్రిలోనే సత్వర వైద్యం అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. మారుమూల ప్రాంతం, కర్నాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న అగళి మండల ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాల్సిందిగా ఆయన ఆస్పత్రిసిబ్బందికిపలుసూచనలు సలహాలునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,వైద్యులు, ఆస్పత్రిసిబ్బంది, అగళి మాజీ సర్పంచ్ రవికుమార్ (ఆచారి),మండలకన్వీనర్‌కుమార్‌స్వామి, ముస్లిం మైనార్టీ నాయకుడు చౌకత్ అలీ ఖాన్, నాయకులు కసాపురం శివన్న, తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ గేమ్స్ అండ్-14 జూడో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బుక్కరాయసముద్రం విద్యార్థి



**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 22, మనంన్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండ్-14 జూడో జిల్లా స్థాయి ఎంపికలు ఈనెల 19వ తేదీ గుడ్ చిల్డ్రన్స్ స్కూల్, ఆలమూరు రోడ్డు అనంతపురంలో జరిగాయి. మైనస్30 కేజీల విభాగం లో సాకే దర్శన్ తేజ 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుక్కరాయసముద్రం విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఈనెల 22 నుండి 24 వరకు తిరుపతి జిల్లా తిరుపతి నందు జరిగే స్కూల్ గేమ్ ఫెడరేషన్ జూడో అండ్-14 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని గోపాల్ రెడ్డి పిడి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దర్శన్ తేజకు తెలుగు ఉపాధ్యాయుడు అంకిరెడ్డి 500 రూపా యలు అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన దర్శన్తేజను ప్రధానో పాధ్యాయులు శ్రీమతి వసుంధర, వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, లలితమ్మ ఉపాధ్యాయ బృందం అభినందించి రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి జాతీయస్థాయి పోటీల్లోకి ఎంపిక కావాలని ఆశీర్వదించారు.

# పేదలకు మంచి చేయుటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం...

## రాష్ట్రంలో పాలన సాగిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వం - మంచి ప్రభుత్వం - రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసుల చంద్రమోహన్



**సింగనమల సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని "ఇది మంచి ప్రభుత్వం" అని. అదేవిధంగా సింగనమల ప్రజల సంక్షేమం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కి రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మా సుల చంద్రమోహన్ వందరోజుల మంచి ప్రభు త్వానికి కృతజ్ఞతలు అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3000 నుంచి ఒకేసారి రూ.4000 లకు పెంచి అత్యంత సాహెూపేతమైన నిర్ణయం తీసుకు న్నారనీ, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా "అన్న క్యాంటీన్" లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వమన్నారు.

# జిల్లా వైద్య అధికారి చేతులమీదుగా "ప్రశ్న "లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



**సింగనమల సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** సమాజంలో రోజురోజుకీ ఆడపిల్లల పుట్టుక శాతం తగ్గిపోతుంది దానికి కారణం మగ పిల్లవాడి మీద ఉన్న వ్యామోహం. విషయాన్ని ప్రశ్నిస్తూ" ప్రశ్న "అనే లఘు చిత్రాన్ని తరిమెల రాజు దర్శకత్వంలో నిర్మించడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ జిల్లా డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించబడినది ఈ కార్యక్రమంలో నిర్మాత శ్రీనివాసులు కెమెరామెన్ పవన్ లింగాల నటీనటులైన డాక్టర్ రమణ నాయక్ ,సుధాకర్ రాజు, సాకే సుధాకర్ , తదితరులు పాల్గొనడం జరిగింది

# రాప్తాడులో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు



**రాప్తాడు, సెప్టెంబరు 22, మనంన్యూస్:** రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కన్వీనర్‌కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో రెట్టింపు అభివృద్ధి పనులు నిర్వహించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జన్మదిన వేడుకల కు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోని పట్లశీన,నారాయణస్వామి, గోపాల్ ,ఇంద్ర ,సర్పం చులుతిరుపాలు, సీనయ్య, ఎంపీటీసీలు రవి,జాఫర్ ,డీలర్లు నరేంద్ర, మద్దిలేటి, రవి ,సూరి, నారా య ణస్వామి,ఫీల్డ్‌అసిస్టెంట్లుఉజ్జినేశ్వర,శివ,వినోద్ కు మార్,మధు,బ్రహ్మయ్య,ప్రతాప్,రాము, వెంక టేష్, శ్రీరాములు, అమర్నాథ్ రెడ్డి, చిన్న రాయుడు ,దా దులురప్ప,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో పలువురు ఉద్యోగులు బదిలీ...

**సింగనమల సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** సాధారణ బదిలీలలో భాగంగా సింగనమల తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ రావు (రెగ్యులర్) అనంతపురం అర్బన్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానానికి తాడిపత్రి తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం ఆంజనేయ ప్రసాద్ వచ్చారు. సింగనమల ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బి రామకృష్ణ జిల్లా సివిల్ సప్లై కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానములో రాయదుర్గంలో విధులు నిర్వహిస్తున్న బి. హబీబా భానుబి వచ్చారు. సింగనమల ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న హనుమాన్ ప్రసాద్ బదిలీపై బెలుగుప్ప మండలానికి వెళ్లారు...




# కళ్యంలో పోలీసుల కార్డెన్ సెర్చ్ : గొడవలకు తావివ్వకుండా ప్రశాంతంగా మెలగండి



**డి హిరేహాల్ సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** మండల పరిధిలోని కళ్యం గ్రామంలో పోలీసుల కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గొడవ లకు తావివ్వకుండా ప్రశాంతంగా మెలగాలని రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ ప్రజలకు తెలిపారు. రాజకీయాలను ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయం చేయాలని, గెలుపు ఓటములు సహజం, ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం అందరూ కలిసిమెలిసిగా ఉండి ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పిం చారు. అలా కాదని చట్టాలకు విరుద్ధంగా నిబం ధనలను అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే స్థానిక ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో శాంతియుతంగా ఉండి ఏదైనా సమస్య వస్తే చట్టప్రకారం పరిష్కరిం చుకోవాలని, అలా కాదని మొండితనంగా వ్యవహరిస్తే కఠిన మైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చ రించారు. అనంతరం ఆ గ్రామంలోని పాత కేసులలో నేర స్తులు, అక్రమ మద్యంఅమ్మిన నేరస్తు లు, అనుమాని తులు ఇల్లు పరిసర ప్రాంతాలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ము తున్న వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసినట్లు సిఐ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మధ్యకాలంలో గ్రామాలలో రెండు వర్గాలుగా ప్రజలు విడిపోయి గొడవలు పడి కొట్టుకోవడంతో పాటు జైలుకు కూడా పోయారని ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా దేశం తన నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. కాబట్టి చట్టాలు ఎవరి చుట్టాలు కాదు చట్టాన్ని అతిక్రమిం చకుండా చట్టపరంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలనిప్రజలకుమన సూచనలు అందిం చారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ సబ్ ఇన్స్పెక్టర్ నబి రసూల్,కనేకల్ ఎస్సై నాగమధు, గుమ్మగట్ట ఎస్సై ఈశ్వరయ్య, డి. హిరేహాల్ పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు గార్లదిన్నెకి ఎమ్మెల్యే రాక

**గార్లదిన్నె సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఎంపీ ఆర్ డ్యాంలో ఉదయం 10.30 గంటలకు సాగునీటి విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరుకానున్నారు. అలాగే పెనకచర్ల గ్రామం నందు ఉదయం 11.30 గంటలకు ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల సాధించిన విజయాలపై "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరుకానున్నారు. కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# అన్నివిధాలుగా గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం




– తన మూడవనెల జీతాన్ని కోడిపల్లి అభివృద్ధికి విరాళం

**అగళి (మడకశిర), సెప్టెంబర్ 22, మనంన్యూస్:**
గ్రామాలను అన్ని విధా లుగా అభివృద్ధి చేయడమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. అగళి మండలంలోని కోడిపల్లిలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజు పాల్గొన్నారు. రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండు రంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పీ టీసీ ఉమేష్ ఆచారి, మండల కన్వీనర్ కుమార్ స్వామి, అగళి మాజీ సర్పంచ్ రవికుమార్ (ఆచారి)తదితరులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వలసలు నివారిం చడానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వారి సహకారంతో మడకశిరలో పరిశ్రమలు స్థాపించి పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆయన భరోసానిచ్చారు. అగలి మండలం గాయత్రి కాలనీలో పారిశ్రామిక వాడ అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్న విషయం తెల్సిందేనన్నారు. మడకశిర నియోజక వర్గంలో అత్యధిక శాతం జనాభా ఉన్న కుంచిటి ఒక్కలిగ లను, అదేవిదంగా వీరశైవ లింగాయత్ లను, సాదర కుల స్తులను ఓబిసి జాబితాలోకి చేర్చడం తో పాటు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. మడకశిరలో ఇప్పటికే సేకరించిన దాదాపు 1600 ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించడానికి సహకరిం చాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిని కలసి కోరడం జరిగిందన్నారు. వక్క రైతులను ఆదుకోవడానికి అతి త్వరలోనే అమరాపురంలోఒక్కమార్కెట్ ఏర్పాటు చేస్తా మన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరిగింద న్నారు. ఏది ఏమైనను ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు,ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# మరకుంటపల్లిలో శ్రీ కుంటెమ్మ దేవి దేవర...

– దేవర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**కొత్తచెరువు సెప్టెంబర్ 22 మనం న్యూస్ :**
కొత్తచెరువు మండలం మరకుంటపల్లి గ్రామం శ్రీ కుంటెమ్మ దేవి దేవర కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే సింధూర రెడ్డికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ మహెూత్సవానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ



స్తులు ఎమ్మెల్యే సింధూర రెడ్డిని, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుక్కపట్నం చెరువు ,మారాల రిజర్వాయర్‌కు కృష్ణా నీటిని విడుదల చేయండి

– రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

– ఓడి చెరువు ,ఆమడ గూరు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించండి

**పుట్టపర్తి సెప్టెంబర్ 22 మనం న్యూస్ :**
పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్క పట్నం చెరువు, మారాలా రిజర్వాయర్‌కు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా నీటిని విడుదల చేయాలని రాష్ట్ర రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడును పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. ఆదివారం అనంతపురం కు విచ్చేసిన మంత్రినీ ఆర్ అండ్ బీలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. పుట్టపర్తి నియోజక వర్గం లోని 195 చెరువులకు నీటిని అంది ంచే ఎత్తిపో తల పథకానికి నిధులు కేటాయించాలని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రికి విన్న వించారు. దీనికి మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించి తప్ప కుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ విషయాన్నీ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పుట్టపర్తి నియోజ కవర్గం లోని 195 చెరువుల కు నీళ్లు ఇచ్చే విషయంలో ఎమ్మెల్యే కోరిన విధంగా నిధుల కేటాయింపుకు తప్పకుండా



కృషి చేస్తానని రామానాయుడు హామీ ఇచ్చారు. అనంతరంతొలిసారిఉమ్మడి అనంత పురం జిల్లాకు విచ్చేసినసాగునీటిశాఖమంత్రి నిమ్మల రామా నాయుడునిశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# బొమ్మేపర్తిలో వంద రోజుల పాలనపై ప్రచారం



**రాప్తాడు, సెప్టెంబర్ 22, మనంన్యూస్:** రాప్తాడు మండలం బొమ్మేపర్తి గ్రామంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వంద రోజులు పాలనపై ఇంటింటా పర్య టించి 100 రోజుల పాలనపై ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక అధికారి మురళి కృష్ణ, ఎంపీడీవో సాల్మన్ రాజు ,తెదేపా కన్వీనర్ కొండప్ప మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధుల్లో 100 రోజులు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ మంచి ప్రభుత్వం ఉద్దేశాన్ని ప్రజలకు వివరిస్తూ, సీసీ రోడ్ల, గోకులం షెడ్లు భూమి పూజ, మామిడి, చీని చెట్లు పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం, హంద్రీ నీవ కాలువ కంపచెట్లు తొలగించి చెరువులకు నీరు, తాగునీటి అవసరాలకు బోర్లు వేసి నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక



**ధర్మవరం సెప్టెంబర్ 22 మనంన్యూస్ :**
హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల23నుండిఅక్టోబర్3 వరకు చండిఘడ్‌లో జరుగు 14వ జాతీ యస్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ టోర్నమెంటులో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్య సాయి జిల్లా ధర్మవరంకు చెందిన ఫజులుద్దీన్,శబరీష్ గౌడ్ లు ఎంపిక య్యారు. ఇందుపై రాష్ట్ర హాకీ అసోషియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బందనాతం సూర్యప్రకాష్, జిల్లా అధ్యక్షులు బివి.శ్రీనివా సులు, గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్లెం వేణుగోపాల్, తదితర నాయకులు మాట్లాడుతూ జాతీయ స్థాయి టోర్నమెంట్ కు ఎంపిక అయిన ధర్మవరం క్రీడాకారులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాకీ జట్టుకు టీమ్ మేనేజర్‌గా సత్యసాయి జిల్లా హాకీ అసోషియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎస్. అరవింద్ గౌడ్ వ్యవహరిస్తారన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి




**రాప్తాడు, సెప్టెంబర్22, మనంన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువు తు న్న విద్యార్థులుక్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని బాలుర హాస్టల్ వార్డెన్ గోవిందరెడ్డి తెలిపారు. ఆదివారం హాస్టల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. వార్డెన్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు వారానికి ఒకసారి హాస్టల్‌ను పరిశీలించి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుకోవాలన్నారు. సమ స్యలు ఎదురైనప్పుడు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్ర మంలో ట్యూటర్లు మురళి, గంగన్న, నాగేష్, అటెండర్లు రామాంజనేయులు, పకీరప్ప ,నాగేష్ ,విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వైద్య సేవలు మరింత విస్తరింప చేస్తాం

మదర్ థెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ సత్య నిర్ధారణ్

**ధర్మవరం సెప్టెంబర్ 22 మనం న్యూస్ :**
వృద్ధులకు వైద్యసేవలను మరింత విస్తరింప జేస్తామని మదర్ థెరిసా అవార్డు గ్రహిత డాక్టర్. సత్య నిర్ధారణ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మెహర్ బాబా కేంద్రం లో నిర్వాహకులు, భక్తులు సత్యనిర్ధారణ్ ను సత్కరిం చారు. ఈ సందర్భంగా సత్యనిర్ధారణ్ మా ట్లాడుతూ ధర్మవరం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వృద్ధులకు మరింత వైద్య సేవలను విస్తరింప చేస్తామన్నారు. గత పదేళ్లనుండి తాను వృద్ధులకు ఉచి తంగా వైద్య సేవలు అందిస్తున్నానన్నారు. మెహర్ బాబా ప్రేమికులు తరచూ ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తుం డడం అభినందనీయ మన్నారు. అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరసింహ మాట్లాడుతూ సత్యనిర్ధారణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సత్య నిర్ధారణ రూపొం దించిన స్వచ్ఛంద సంస్థల ఆరోగ్య ప్రణాళికల కరపత్రాలను సుజాత ద్వారా ఆవిష్కరించారు. కాగా కార్తిక్ చేసిన ప్రసంగం వృద్ధులందరికీ మానసిక ఉల్లా సాన్ని కలిగించే అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకటేశు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, సెప్టెంబర్ 22,మనంన్యూస్:** మహిళల సాధికారతే రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు.అగళి మండలం, కోడిపల్లిలో జరిగిన ఇది మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంలో ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా సంఘాలను ఏర్పాటు చేశారన్నారు.మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా బలపడాలన్నలక్ష్యంతోనే శ్రీనిధి బ్యాంకు ద్వారా అగళి మండలంలోని 382మంది సభ్యులకు రూ.3.38కోట్లు, 38 మంది సభ్యులకు ఉన్నతి ద్వారా రూ.22,45,000 లక్షలు మం జూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను చెక్కురూపంలో మహిళా సంఘాలకు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, స్థానిక జడ్పీటీసీ ఉమేష్ ఆచారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ



**గోరంట్ల సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన వార్డు మెంబర్ అతావుల్లా సోదరుడు ఖదీర్ కుమార్తె వివాహ కార్యక్రమం ఆదివారం బంధుమిత్రులతో ఘనంగా జరిగింది.ఈ వివాహ మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ స్థానిక మండల తన అనుచర వైఎస్సార్సీపీ నాయకులతో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## దళిత అధికారిపై దాడి చేసిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి



**అనంతపురం,సెప్టెంబర్22 మనంన్యూస్ :** దళిత అధికారి ఉమా మహేశ్వర రావుపై దాడి చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి రాజా రమేశ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదళిత అధికారి ఉమామహేశ్వర రావును బండ బూతులు తిట్టి దాడి చేసి కొట్టిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ అట్రాసిటీ కేసు, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలన్నారు. ఈ దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. దళితులపై దాడి చేసిన ప్రభుత్వాలు నిలబడవన్నారు. దళిత ఉద్యోగుల పట్ల అత్యంత దారుణంగా ఎమ్మెల్యే దూషించడం విచారకరమన్నారు. దళితులపై దాడులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే దళిత ఉద్యోగులు ఎందాకైనా పోరాటానికి సిద్ధం అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రకాశ్ బాబు, లక్ష్మీ నారాయణ, సునీల్ కుమార్, హృషికేస్, నాగరాజు, శాంతిముని, నరసింహులు, శాంతి స్వరూప్, అంజినేయులు, మనోహర్ గంగాధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

### శ్రీరామ్ పేరిట దేవాలయాల్లో ప్రత్యేక పూజలు - సేవా కార్యక్రమాలు నిర్వహించిన దేశం శ్రేణులు

### పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది - తెదేపా నాయకులు వెల్లడి



**ధర్మవరం సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** తెలుగుదేశం నేత నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగాజరిగాయి.ఉదయమే పరిటాల శ్రీరామ్ పేరిట ధర్మవరం పట్టణంలోని పలు ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానుల మధ్య పరిటాల శ్రీరామ్ పేరుతో కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేసారు.ప్రభుత్వ అస్పత్రి ప్రక్కన గల అన్నాక్యాంటిన్‌లోపరిటాలశ్రీరామ్‌పేరుతో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర వారసునిగా, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, విజయానికి శ్రీరామ్ పాటుపడుతున్నా రన్నారు. ఈ విదంగా పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నపరిటాలశ్రీరామ్‌పుట్టినరోజును పార్టీ శ్రేణుల అంతాకలిసి జరుపుకోవడం ఆనందదా యకంగా ఉందన్నారు.భవిష్యత్తులో పరిటాల శ్రీరామ్ మరెన్నో పుట్టినరోజులు జరుపు కోవాలని,మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు

### బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు



**బెలుగుప్పసెప్టెంబర్ 22 మనంన్యూస్ :** పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ వద్దనున్న పంప్ హౌస్ ను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయలసీమలో ఇరిగేషన్ వ్యవస్థ అంతా నిర్వీర్యమై 20 సంవత్సరాల వెనక్కి వెళ్లిన పరిస్థితి ఉందన్నారు. దానికి ఉదాహరణగా హంద్రీనీవాని మనం చూస్తున్నామని, ఆరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 3,850 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో హంద్రీనీవా ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టి, దీనికి మచ్చుమర్రిని సమాంతరంగా నిర్మాణం చేసి రాయలసీమలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి హంద్రీనీవా ద్వారాతాగు, సాగునీరు అందించాలనే ఆలోచనతో పని చేశారన్నారు. కాలువలో ఇప్పుడు 1,800, 1,900 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తున్న పరిస్థితి ఉం దని, గత ఐదేళ్లలో 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు వెళ్లాలని చేపట్టిన పనులను పూర్తి చేసి ఉంటే ఈరోజు పూర్తిస్థాయి సామర్థ్యంతో హంద్రీనీవా కాలవని ఉపయోగించుకునే పరిస్థితి ఉండేదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో హంద్రీనీవాకు దాదాపు 4 వేల కోట్ల రూపాయలు 5 సంవత్సరాల్లో ఖర్చు పెడితే, 500 కోట్ల రూపాయలు కూడా గత ప్రభుత్వం హాయంలో ఖర్చుచేయలేని పరిస్థితి ఉందన్నారు. 60 టీఎంసీల నీటిని తీసుకోవాల్సిన హంద్రీనీవా కాలవ ఇప్పుడు 20, 25 టీఎంసీల నీటిని కూడా వాడుకోలేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర్ బాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 1,800, 1,900 క్యూసెక్కులు కాకుండా 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా మెయిన్ కెనాల్ విస్తరణ చేపట్టి పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవాని ఉపయోగించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల ప్రకారమే ఇరిగేషన్ ఉన్నతాధికారులు, తాము హంద్రీనీవా, మాల్యాల నుంచి దాదాపు 700 కిలోమీటర్లు కాలవ పరిశీలన చేసుకుని ప్రాక్టికల్ గా ఒక రిపోర్ట్ సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జీడిపల్లి రిజర్వాయర్ వద్దనున్న పంప్ హౌస్ ని పరిశీలన చేసి పలువివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రాజెక్ట్స్ సీఈ నాగరాజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశే నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవో రాణి సుస్మిత, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ రాజా స్వరూప్ కుమార్, డిఈలు శ్రీనివాసులు నాయక్, రామచంద్ర మూర్తి, రాఘవేంద్రరావు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**బొమ్మనహాల్ సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులలో చేపట్టిన కార్యక్రమాల పై రూపొం దించిన కరపత్రాలను ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా జోరుగా ఇంటింటికి చేరవేశారు. ఇక వివరాల్లోకి వెళితే మండల పరిదిలోని,ఉద్దేహాళ్ గ్రామపంచాయతీ నందు, పంచాయతీ కార్యదర్శి శివయ్య, తెలుగుదేశం కార్యకర్తలు,సంగప్ప, నవీన్,సైకిల్ షాప్ హనుమంతు, సొల్లాపురం బాబు,వారి ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం"అనే బ్రోచర్లను ఆవిష్కరిస్తూ,ఇంటింటికి వెళ్లారు, అనంతరం,టీడీపీ నాయకుడు, సంగప్ప, మాట్లాడుతూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు,మన రాష్ట్ర ప్రభుత్వం,100 రోజులు ప్రభుత్వం సంక్షోభంలోనూ, సంక్షేమం అందించి,అభివృద్ధికి రెక్కల తొడిగి, మొదటి వంద రోజుల్లోనే"ఇది మంచి ప్రభుత్వం"అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి,ప్రజలకు తెలిసే విధంగా, తెలుగుదేశం నాయకులంతా కలిసి చొరవ తీసుకుంటాం అని,ప్రభుత్వం వచ్చినప్పటినుండి పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు,మెగా డీఎస్సీ, వరదల సమయంలో ప్రజలకు ఆసరాగా ఉండి,ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా,రైతుల నుంచి ధాన్యం కొనుగోలు,అనే సంక్షేమ పథకాలకు ప్రజలకు తెలిసే విధంగా మేమంతా సిద్ధంగా ఉన్నామని, తెలియజేస్తూ, అనంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి,ప్రభుత్వ పథకాలపై సంబంధించిన స్టిక్కర్లను అతికించడం జరిగిందని,వారుతెలియజేశారు,ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివయ్య, తెలుగుదేశంనాయకులుసంగప్ప,నవీన్,సొల్లాపురం బాబు, సైకిల్‌షాప్‌హనుమంతు,బోయ హను మం తు, సురేష్,ముకన్న,తదితర,కార్యకర్తలు, పాల్గొన్నారు,



# ముమ్మరంగా వాహనాల తనిఖీ

### హెల్మెట్లు ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

### అమడగూరు మండల ఎస్సై వెంకట్ నారాయణ



**అమడగూరు సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** మండల కేంద్రం లోని మండల రెవిన్యూ కార్యాలయం వద్ద ఎస్సై వెంకట్ నారాయణ వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు హెల్మెట్ లు తప్పక ధరించాలని పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో తరలించరాదని అతివేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలలో నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని చెప్పారు. వాహనదారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించారు, మానవ జీవితం చాలా విలువైనది, తొందర పాటు వలన నిర్లక్ష్యం పడవద్దు అని ప్రయాణ సమయం లో కుటుంబం వుంది అని ఆలోచన తో ముందుకు వెళ్ళాలి అని వాహన దారులకు చూచనలు చేసారు.పలు వాహనాలకు రికార్డులు చెక్ చేసారు.రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ నారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి



**గార్లదిన్నె సెప్టెంబర్22 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిర్మల రామ్మోహన్ నాయుడును అనంతపురంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో మంత్రి నిమ్మల రామానాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి సింగనమల నియోజకవర్గంలోని నీటి సమస్యల మీదచర్చించడంజరిగిందనిశింగనమలఎమ్మెల్యేబండారుశ్రావణి శ్రీ తెలిపారు.




ధర్మవరం సెప్టెంబర్ 22 మనంన్యూస్ : పరిటాల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా ఆదివారం సందా రాఘవ టీం సభ్యులు ధర్మవరం పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ పట్టు చీరల వ్యాపారవేత్త సందా రాఘవ సూచనల మేరకు గాంధీనగర్ లో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఎండ వేడిమిని తట్టుకునే కొన్ని రకాల మందులను, ఇంజక్షన్లను భద్రపరచు కోవడానికి రు.20వేల విలువ గల ఫ్రిడ్జ్ ను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు వితరణ చేశారు. అదేవిధంగా పట్టణ సమీపానగల గొట్లూరు వద్ద గల అనాధాశ్రమానికి పరిటాల శ్రీరామ్ జన్మదినాన్ని పురస్క రించుకొని సందా రాఘవ టీం సభ్యులు పదివేల రూపాయలు వృద్ధాశ్రమ నిర్వాహకులు ద ఎల్.పి. చంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉద్యోగులు,వృద్ధాశ్రమ నిర్వాహకులు సందారాఘవ టీం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# కరాటే బెల్ట్ టెస్ట్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు



**కదిరి సెప్టెంబర్ 22 మనంన్యూస్:** కదిరి తాలూకా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ పరీక్ష కార్యక్రమం యునైటెడ్ షోటోఖాన్ కరాటే డో ఇండియా,శ్రీ సత్యసాయి జిల్లా స్టయిల్ ఛీఫ్,కరాటే మాస్టర్ 5 థ్ డాన్ బ్లాక్ బెల్ట్ మాస్టర్ షాకీర్ ఆధ్వర్యంలో ఈ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం జరిగింది.సీనియర్ కోచ్ చాందిని,రంజిత్ ఈ బెల్ట్ టెస్ట్ పరీక్షను అనగా వామప్స్,సీటప్స్,పంచేస్, బ్లాక్స్,కిక్స్, స్టాండ్స్, కటస్,బ్రీతింగ్స్, ఫిట్నెస్, పరీక్షలు నిర్వహిం చారు.ఈ పరీక్ష అనంతరం కరాటే వలన కలుగు లాభాలను,ఉపయో గాలను విద్యార్థులకు మాస్టర్ షాకీర్ తెలియజేసారు కరాటే వలన ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం,ఆత్మ ధైర్యం,శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం,మేధాశక్తిని పెంపొం దించే విధంగా ఆపద వచ్చినప్పుడు మనల్ని మనం కాపాడుకునే విధంగా కరాటే ఉపయోగపడుతుందని చదువుతో పాటు కరాటే కూడా మనకు చాలా అవసరమని కరాటే క్రీడా స్కూల్ గేమ్స్ లో ఉందని రాబోయే కాలంలో కరాటే క్రీడా వలన మనకు స్పోర్ట్ కోటాలో కూడా మనకు మరెన్నో అవకాశాలు ఉన్నాయి అని కరాటే గురించి వాటిలోని లాభాల గురించి విద్యార్థులకు తెలియ జేసారు.కలర్ బెల్ట్స్,సీనియర్ బ్రౌన్ బెల్ట్స్ పరీక్షలో మొత్తం 19 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులైనారు వారి వివరాలు 4 గురు విద్యార్థులు ఆరుష్, జశ్వి, తన్మాయ్ శ్రీ, వైష్ణవి యెల్లో బెల్ట్ ను,1 విద్యార్థి తవిష్ ఆరంజ్ బెల్ట్ ను, 4 విద్యార్థులు చేతన్,దీరజ్ రెడ్డి, భవిత్,జ్యోషిత బ్లూ బెల్ట్ ను,1 విద్యార్థిని హారిక పుర్పుల్ బెల్ట్ ను. సీనియర్ బ్రౌన్ బెల్ట్స్ లో 9 విద్యార్థులుతపన్, జశ్విత బ్రౌన్ 4 థ్ను, మొహమ్మద్ ఫహీమ్, రిషిత 3 ర్ద్ ను, రబ్బన్,రేహాన్,కృష్ణ కీర్తి 2 న్డ్ను,మొహమ్మద్ కైఫ్, వైష్ణవి 1 స్ట్ బెల్ట్ లను సాధించారు. అనంతరం మాస్టర్ షాకీర్ చేతుల మీదుగా బెల్ట్ ని ప్రశంశ పత్రాన్ని విద్యా ర్థులకు అందజేస్తూ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ లు చాందిని, రంజిత్, మొహమ్మద్ కైఫ్ సీనియర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిటీపీ ప్రాజెక్టు ఆగిన పనులను పునః ప్రారంభించండి

### జల వనరుల శాఖ మంత్రికి వినతి అందజేసిన ఎమ్మెల్యేలు



**రాయదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** బిటిపి ప్రాజెక్టు నందు ఆగిన పనులను పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు జల వనరుల శాఖ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో జల వనరుల శాఖ మంత్రి పర్యటనలో భాగంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల జీవనాడైనా బిటిపి ప్రాజెక్ట్ అర్థాంతరంగా ఆగిన పనులను పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఇందుకు జల వనరుల శాఖ నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# రొళ్ల కేజీబీవీ పాఠశాల 15వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే రాజు

**రొళ్ల (మడకశిర), సెప్టెంబర్ 22,మనంన్యూస్:** మండలకేంద్రమైన రొళ్ల కెజి బివి పాఠశాల 15వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ 30 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు చదువులో బాగా రాణించాలని, జన్మనిచ్చిన తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆటల పాట లతో ప్రత్యేక నృత్యాలతో అలరించారు, విద్యార్థులకుఎమ్మెల్యే రాజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘాలు (మెప్మా) వారికి ఆర్థిక సాయం

### చెక్కును మెప్మా సంఘాల వారికి అందజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు సెప్టంబర్ 22 మనంన్యూస్ :** పట్టణంలోని 2వ వార్డులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అథితులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం స్వయం సహాయక సంఘాలు (మెప్మా) సభ్యులకు ఆర్థిక సహాయంగా 2,10,000/- రూపాయల చెక్కును విడదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బి.ఎస్ కృష్ణారెడ్డి ,టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్,జనసేన వసాగిరి మణికంఠ , తాహసిల్దార్ రమాదేవి , మున్సిపల్ కమిషనర్ వెంకటరనయ్య పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా అమరాపురంలో గణేష్ నిమజ్జనం వేడుకలు

### - ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్న కేరళ వారి నృత్య ప్రదర్శనలు

**అమరాపురం, సెప్టెంబర్ 22,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని శ్రీ వరసిద్ధి వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో హిందూ గణపతి ఉత్సవంలో భాగంగా వినాయకచవితి పండుగా సందర్భంగా ప్రతిష్టించిన శ్రీ గణేష్ ప్రతిమకు గత 16రోజులుగా భక్తిశ్రద్ధలతో వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం నిమజ్జనం వేడుకల్లో భాగంగా శ్రీ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపి, మహమంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. అనంతరం భారీ ఎత్తునఉన్న గణేష్ ప్రతిమను ప్రత్యేకంగా క్రెన్ సహాయంతో కూర్చుండబెట్టి పట్టణ వీదులలో డీజే పాటలతో కేరళ వారి నృత్య ప్రదర్శనలతో, మహిళలు హరతులతో భారీ ఎత్తున ఊరేగింపు చేపట్టారు. కేరళకు చెందిన మహిళలు, యువకులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు, ప్రజలకు హిందూ మహ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న, ప్రసాదం చేపట్టారు. శ్రీ గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా మడకశిర రూరల్ సీఐ రాజ్ కుమార్, అమరాపురం ఇంచార్జీ, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్, స్థానిక ఏఎస్ఐ రామాంజినేయులు, తమ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. రాత్రి అమరాపురం చెరువులో గణేష్ నిమజ్జన ప్రశాంతంగా జరగడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# ఎవరీ శశికళ !



- 14శాతం పన్ను లేకుండా బహుళ భవంతికి నిర్మాణ అనుమతులు
- ఆ అడ్డదిడ్డపు అనుమతితో బ్యాంకులో రూ.75 లక్షల రుణం
- ఏసీబీ, 'విజి'లెన్స్ పెడితే పలువురు ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగం ఫట్
- రానున్న కోర్టు తీర్పులో అటో.. ఇటో.. జరిగిన అంతే సంగతి
- తాను అనుమతి ఇవ్వలేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్
- యదేచ్ఛగా సాగుతున్న నిర్మాణాలు చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు

**చి**న్నపాటి గది నిర్మించు కోవాలన్న సవా లక్ష నిబంధనలు అనుసరించాల్సిందే అని చెప్పే ప్లానింగ్ అధికారులు తమ వారు అనుకునే వారికి, కాసులు వేదజల్లే వారికి ఇష్టం వచ్చినట్లుగా బహుళ భవంతులకు ప్రత్యేకించి డీమూడ్ అనుమతులు మంజూరు చేస్తున్నారు. ఆ అనుమతులు ఎలా ఉంటాయంటే వారు ప్లానింగ్ నిబంధనలు అనుసరించాల్సిన పనిలేదు. కాస్త రాజకీయ పలుకుబడి ఉన్న, ఆర్థికంగా బాగా ఉన్నా, అది కాకపోతే న్యాయ శాఖ లాంటి గౌరవప్రదమైన శాఖలో కొలువులో ఉంటే కూడా చాలటా. భవన నిర్మాణ అనుమతులకు ఎలాంటి పన్ను భారం లేకుండా ఇచ్చేస్తారట. కేవలం నామమాత్రపు ఫీజులతో తక్కువలో తక్కువ కట్టించుకుని వీరు ఇచ్చే అనుమతులు కూడా బ్యాంకుల్లో కాసుల వర్షం కురిపిస్తాయంటే మీరు నమ్ముతారా నమ్మక తప్పదు అదే జరిగింది ఈ కథనంలోని వాస్తవం.

అనంతపురం లీగల్, సెప్టెంబర్ 22, మనంన్యూస్ :






అంతా పెద్ద భవంతికీ.. నగర పాలక ప్లానింగ్ అనుమతులకు కేవలం 66వేలు ఇదిగో చూడండి

## అసలు ఎవరీ శశికళ?

14శాతం పన్ను లేకుండా బహుళ భవంతికి నిర్మాణ అనుమతులు ఎలా తెచ్చుకుంది అన్న వివరాలను ఒకసారి పరిశీలిస్తే.. నగరంలోని కోవూరు నగర్‌లో నిర్మితమవుతున్న ఈ బహుళ భవంతి కంబగిరి శశికళ వైఫ్ ఆఫ్ లింగారి మహేశ్వర్‌రెడ్డి పేరుతో డీమూడ్ అనుమతులు పొందింది. ఆ నిర్మాణాలకు అనుమతులు ఎలా పొందారప్పో అంటే స్థల వివాదం కోర్టులో ఉన్న విషయం కాసింత పక్కన పెడితే (నగరంలోని బలమైన ఇద్దరు నేతల మధ్య స్థలం నాది.. స్థలం నాది అంటూ వార్ నడుస్తుంది) శర వేగంగా కేవలం మూడు నెలల వ్యవధిలోనే నిర్మాణం అతివేగంగా సాగుతున్న ఈ భవంతికి సంబంధించిన స్థలం ప్లాన్లో చూపుతున్నది 20అడుగుల రోడ్డు. ఈ భవంతి ఏ విధంగా అను మతి తీసుకున్నా 14శాతం పన్ను రూపేనా రమారమి 20-30లక్షలు వరకు చెల్లించాల్సి ఉన్నదని తెలిసింది. అయితే అదేమీ లేకుండా కేవలం 66వేలకే మన ప్లానింగ్ అ ధికారులు డీమూడ్ అనుమతులు ఇచ్చేశా రు. ఎందుకు ఇలా ఇచ్చారబ్బా అని ఒకసా రి పరిశీలన చేస్తే అనుమతి పొందిన మహి ళ జిల్లా న్యాయస్థానంలో క్లర్కుగా పని చే స్తుందని తెలిసింది. అసలే భూమి కోర్టులో వివాదం. దీనికి తోడు ప్రభుత్వానికి చెల్లించా ల్సిన పన్నులు ఎగ్గొట్టి బాధ్యత యుతమైన న్యాయశాఖలో ఉండి ప్రభుత్వాన్ని మోసం చేయడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఇది సరిపోదని ఈ అడ్డదిడ్డపు నిర్మాణ అనుమతులతో ఏకంగా అనంతపురంలోని యూనియన్ బ్యాంకులో రూ.75 లక్షల వరకు రుణం పొందిందంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఒకవేళ అటో ఇటో జరిగి నిజమైన భూ యజమాను లు వీరు కాదని కోర్టు తీర్పు ఇస్తే మాత్రం వీరి పరిస్థితి ఏంటి. అంతెందుకు మంచి శాఖలుగా గుర్తింపు ఉన్న 'విజి'లెన్స్ ఏసీబీ వారు కాసింత నిషిత పరిశీలన చేసిన ఇందులోని అనుమతుల్లో ఇచ్చిన డొల్లతనం బయటపడుతుందని మరికొందరు భావిస్తున్నారు.

## దులీప్ ట్రోఫీ విజేత ఇండియా-ఏ













దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ విజేతకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సాన సతీష్‌కి జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) సభ్యులు ఆయన్ను సత్కరించారు.

అనంతపురం, సెప్టెంబర్ 22, మనంన్యూస్ :

# దులీప్ ట్రోఫీ విజేత ఇండియా-ఏ



- రన్నర్స్‌గా ఇండియా-సీ
- రిక్కీ భుయ్ అజేయ సెంచరీ
- సాయి సుదర్శన్ సెంచరీ వృథా..
- ముగిసిన దులీఫ్ ట్రోఫీ
- దులీప్ ట్రోఫీ విజేత జట్టుకు కప్ అందజేసిన ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు

**అనంతపురం, సెప్టెంబర్ 22, మనంన్యూస్ :** దులీఫ్ ట్రోఫీను ఇండియా-ఏ జట్టు కైవసం చేసుకుంది. టోర్నీలో 12 పాయింట్లతో ఇండియా-ఏ జట్టు అగ్రస్థానంలో నిలిచి టోర్నీ విజేతగా నిలిచింది. 9 పాయింట్లతో ఇండియా-సీ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఇండియా-ఏ జట్టు 132 పరుగులతో ఇండియా-సీ జట్టుపై, ఇండియా-డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండియా-బీ జట్టుపై విజయం సాధించాయి. ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా-డీ బ్యాట్స్‌మెన్ అజేయ శతకం చేసిన రిక్కీభుయ్ (56, 119) అర్ధ సెంచరీ, సెంచరీ చేసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా ఏతో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారుడు సాయిసుదర్శన్ సెంచరీ సాధించాడు. ఇండియా-సీ తో జరిగిన మ్యాచ్‌లో ఏ జట్టు క్రీడాకారుడు శాశ్వత్ రావత్ (124, 53) సెంచరీ, అర్ధసెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా-సీ జట్టు క్రీడాకారులు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ ఆఫ్ ద సిరిస్‌గా(16 వికెట్లు, 41 పరుగులు) నిలిచాడు. టోర్నీ విజేత ఇండియా-ఏ జట్టుకు ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు విన్నర్స్ కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కప్‌ను అందజేశారు. స్ట్రైకర్ ఆఫ్ ది సిరీస్‌కు మంత్రి పయ్యావుల కేశవ్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కు సంబంధించి ఏ గ్రౌండ్‌లో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, బి గ్రౌండ్‌లో ఏసీఏ అతిథి ఆర్‌వీఎస్‌కే రంగారావ్ క్రీడాకారులకు చెక్కులను అందజేశారు.

### రిక్కీ భుయ్ అజేయ శతకం..

ఇండియా-బీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా-డీ జట్టు భారీ విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోర్ 244/5తో ప్రారంభించిన ఇండియా-డీ జట్టు 305 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తెలుగుతేజం రిక్కీభుయ్ అజేయ శతకం సాధించాడు. టోర్నీలో రిక్కీ భుయ్ రెండో సెంచరీ ఇది. చిరవి మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ రిక్కీభుయ్ అర్ధ సెంచరీ సాధించిన విషయం విధితమే. 124 బంతులు ఎదుర్కొన్న రిక్కీ భుయ్ 15 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో ఇండియా-డీ జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకుని ఇండియా-బీ జట్టు ముందు 373 పరుగలు లక్ష్యాన్ని ఉంచింది.

### అర్షదీప్, థాకరే ధాటికి బీ జట్టు 115 పరుగులకు ఆలౌట్

373 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా-బీ జట్టు.. ఇండియా డీ జట్టు బౌలర్లు అర్షదీప్ సింగ్, ఆదిత్య థాకరే ధాటికి విలవిల్లాడింది. వీరిద్దరూ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో బీ జట్టుప విరుచుకుపడ్డారు. అర్షదీప్ సింగ్ 11.2 ఓవర్లలో 40 పరుగులిచ్చి 6 వికెట్లు, ఆదిత్య థాకరే 11 ఓవర్లలో 59 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. దీంతో ఇండియా బీ జట్టు 22.2 ఓవర్లలో కేవలం 115 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో బీ జట్టుపై గెలుపొందింది.

### సాయిసుదర్శన్ సెంచరీ వృథా..

ఇండియా ఏతో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారులు సాయిసుదర్శన్ సెంచరీ వృథా అయ్యింది. ఓవర్‌నైట్ స్కోర్ 270/6తో ప్రారంభించిన ఇండియా-ఏ జట్టు మరో 16 పరుగులు జోడించి డిక్లేర్డ్ చేసింది. దీంతో ఇండియా-సీ జట్టు ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. భారీ పరుగుల చేధనలో ఏ బౌలర్ల ధాటికి సీ జట్టు క్రీడాకారులు నిలువలేకపోయారు. 81.5 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయ్యింది ఇండియా-సీ జట్టు. ఆ జట్టులో సాయిసుదర్శన్ ఒంటిరి పోరాటం చేశాడు. 206 బంతుల్లో 12 బౌండరీల సహాయంతో సాయిసుదర్శన్ 111 పరుగులు చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 44(5 ఫోర్లు) వైశాక్ 17, ఇషాన్ కిషన్17 మినహా మిగితా వారు రెండంకెల స్కోర్ కూడా దాటలేకపోయారు. ఇండియా ఏ జట్టు బౌలర్లలో ప్రసిద్ధ్‌కృష్ణ 3, తనుష్ కొటియన్ 3, అకీబ్‌ఖాన్2, సామ్స్ ములానీ వికెట్ తీసుకున్నారు. దీంతో ఇండియా-ఏ జట్టు 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముగింపు కార్యక్రమంలో ఏసీఏ కౌన్సిలర్ డి.గౌర్ విష్ణు, గేమ్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎంఎస్ కుమార్, కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల శివాలయం కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభం..



– ముద్దల వెంకటరామప్పను అభినందించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

**గోరంట్ల సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** గోరంట్ల మేజర్ పంచాయతీ శివాలయం కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దల వెంకట రామప్ప (బిల్డింగ్ కాంట్రాక్టర్ ) గత ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మిస్తానని పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే , ప్రస్తుత రాష్ట్ర మంత్రి సవితమ్మ కు హామీ ఇచ్చారు .. హామీ ఇచ్చిన మాట ప్రకారం గత నెల క్రితం రాష్ట్రమంత్రి సవితమ్మ చేతుల మీదుగా రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.అదే విదంగా సీసీ రోడ్డు పూర్తీ కాగానే ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ చేతులు మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి, సీసీ రోడ్డు ప్రారంభించి,ద్విచక్ర వాహనం (స్కూటీ) నడుపుతూ





సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ హామీ మాట ప్రకా రం సీసీ రోడ్డును నిర్మించిన ముద్దల వెంకట రామప్పను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముద్దుల వెంకట్రావుకుటుంబసభ్యులుస్థానికటీడీపీ నాయ కులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సొమ్ముకు ఎప్పుడూ కాపలాదారులమే..

చైర్మన్ డాక్టర్ జేఎల్ మురళీధం – అనంత అర్బన్ బ్యాంక్ 108వ మహాజన సమావేశం




**అనంతపురం, సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** ఖాతాదారుల సొమ్ముకు తామెప్పుడూ కాపలాదా రులమేనని అనంతపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్చైర్మన్డాక్టర్ జేఎల్ మురళీధర్ పేర్కొన్నారు. ఆదివారంస్థానికసుభాష్రోడ్లోని అర్బన్ బ్యాంక్లో 108వ మహాజన సభ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సభ అధ్యక్షునిగా బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జేఎల్ మురళీధర్ అధ్యక్షతన వహించగా, వైస్ చైర్మన్ వెంకటాద్రి, గోల్డ్ బాషా, పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సీఈవో విజయభాస్కర్ పాల్గొని 2023-24 సంబంధించిన వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇది సామాన్యుల బ్యాంక్, ఈ బ్యాంకులో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనేక వ్యాపార, గృహ రుణాలు అందించామని, భవిష్యత్తులో కూడా పేదవాడు సొంతింటి నిర్మాణం కోసం మా బ్యాంకు గడప తొక్కిన వెంటనే సత్వ రమే గృహ నిర్మాణానికి, వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. అనంతలో జాతీ య బ్యాం కులకు దీటుగా ఈ అర్బన్ బ్యాంక్ తమ సేవల ద్వారా అనంత జిల్లా ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. బలమైన పాలకవర్గం సత్వ రమే స్పందించే సిబ్బందితో మేము బ్యాంకు అభివృద్ధిలో అహర్నిశలు శ్రమిస్తూ.. అనంతపురం అర్బన్ బ్యాంకును జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో అగ్రగామిగా నిలవడానికి శ్రమిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మరొక ఐదు బ్రాంచ్లను ఏర్పాటు చేస్తామని, అనంతపురం అర్బన్ బ్యాంక్ సేవలు జిల్లా నలమూలల అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బి.రమణయ్య, పి.కృష్ణకుమార్, జె.రామాంజనేయులు, ఎం.చంద్ర శేఖర్, ఆర్.భాస్కర్, సుంకర రమేష్, చింతా భాస్కర్, మాజీ పాలక వర్గ సభ్యులు శ్రీరాములు, ఆసిఫ్ ఉద్దీన్, బ్యాంకు ఖాతాదారులు, డిపాజిట్ దారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆకుతింటే చాలు కిడ్నీలో కంకరరాయి ఉన్నా కరగాల్సిందే



షుగర్ కూడా అంతే తగ్గాల్సిందే... – అధ్యాయనం తర్వాత స్పష్టం చేసిన నిపుణులు

**మడకశిర, సెప్టెంబర్ 22,మనంన్యూస్:** ఈ ఆకును తింటేచాలు కిడ్నీలో కంకర రాయి ఉన్నకూడా కరగాల్సిందే.అంతే కాదు షుగర్ కూడా ఎంతఉన్నను నార్మల్ స్థాయికి తగ్గల్సిందేనని అధ్యయనంలో స్పష్టమైందని నిపుణులు తెలిపారు. ఆ ఆకు గురించి మనం కథనం పాఠకుల కోసం.ఒక ఆకుని మట్టిలో పూడ్చి పెడితే ఐదు మొక్కలు వరకు వస్తాయి. ఈ మొక్క ఆకు పండిన తరువాత రాలిన ఐదు మొక్కలకి ప్రాణం ఇస్తుంది. ఇప్పుడు చాలామందిని వేధిస్తోన్న ప్రధాన సమస్య తెల్లజుట్టు, జుట్టు రాలిపోవడం. ఈ ప్రాబ్లంతో బాధపడే వారు ఈ రణపాల ఆకుని గుజ్జులాగా చేసి జుట్టుకి రాసుకోవడం వల్ల జుట్టు రాలిపో వడం వంటి సమస్యలు చాలావరకు తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అదేవిదంగా షుగర్, బిపితో బాధపడేవారుఈ ఆకులను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల తొందరగా ఆ సమ్యలకు చెక్ పెట్టవచ్చు. అదే విధంగా చాలా మందికి కాలంతో సంబంధం లేకుండా సెగ గడ్డలు వస్తాయి.అలా వచ్చినప్పుడు ఈ ఆకును మెత్తగా దంచి ఆ గడ్డలపై పెట్టడం వల్ల తొందరగా తగ్గిపోతాయి. ఇంకా కిడ్నీలో రాళ్లు ఉన్న వారు ఈ ఆకు రసంను పరగడుపున రెండు స్పూన్లు తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు కరిగి, మూత్రంలో పడిపోతాయి. అదే విదంగా కిడ్నీలను శుభ్రం చేసి వ్యర్థ పదార్థాలను తొలగించి, కిడ్నీలకు పునర్జీవం తెస్తాయి. అలాగే అసిడిటీ సమస్యతో బాధపడే వారు ఈ ఆకుని నోట్లో వేసుకుని చిన్నగా నమిలి ఆ రసాన్ని కొద్దికొద్దిగా మింగటం వల్ల ఉపశమనం పొందుతారు.అలాగే తలనొప్పి, ఆస్తమా ఉన్నవారు ఈ ఆకు రసం పావు స్పూను తేనెతో కలిపి తీసుకోవడం వల్ల తలనొప్పి, ఆస్తమా తొందరగా తగ్గుతుంది. ఈ రణపాల ఆకు మీద కొబ్బరి నూనె రాసి స్టవ్ మీద ఆకుని రెండు వైపులా వేడిచేసి ఎలాంటి నొప్పి ఉన్నా సరే దానిపై వేసుకొని కట్టుకట్టుకోవాలి. ఇలా మూడు రోజులు.. రోజుకి రెండు,మూడు సార్లు కట్టిన తర్వాత ఎలాంటి నొప్పులు అయినా సరే.. మోకాళ్ళ నొప్పులు అయినా సరే కింద పడ్డప్పుడు గట్టిగా తగిలిన దెబ్బల నొప్పులు నుంచి అయినా సరే రిలీఫ్ పొందుతారు.

**సమాచార సేకరణ:**
**కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**

## సామాన్య ప్రజలకు అందుబాటులో అమిలినేని సురేంద్ర బాబు

ఫోన్ కాల్ తోనే సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు ముఖ్యంగా ఎవరు ఫోన్ చేసిన కాల్ స్వయంగా లిఫ్ట్ చేసి సమస్యలు విని పరిష్కారం చూపుతున్నారు ఆ సమస్య సంబంధిత అధికారికి కాన్ఫిరెన్స్ కాల్ తీసుకుని సమస్య పరిష్కారం అవుతుందా లేదా లేక పై స్థాయి అధికారిని అడగాలా అని పలు రకాలుగా అధికారులతో సంప్రదించి ప్రజలు అధికారుల వద్దకు వెళ్ళే లోపే అధికారులను సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు మరి కొందరు మారు మూల మండలాల గ్రామాల నుండి కళ్యాణదుర్గం రాలేని పేద పరిస్థితిలో ఉండేవారు ఎమ్మెల్యే సురేంద్రబాబుకి ఫోన్ కాల్స్ చేసి సమస్యలు విన్నవిం చుకుం టున్నారు ఎమ్మెల్యే సురేంద్రబాబు స్పందన పని తీరుపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇది ఇప్పటికి చాలా మందికి తెలియని విషయం



# ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చిన హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి



**అమరాపురం,సెప్టెంబర్22,మనంన్యూస్:** అతిపురాతనమైన,నొళంభ రాజు లు పాలించిన ప్రసిద్ధి శైవ క్షేత్రమైన అమరాపురం మండలం హేమావతి శ్రీసిద్దేశ్వర స్వామి వారు ఆదివారం ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, తదితర అభిషేకములు జరిపి, వివిధ రకాల పూలలతో ప్రత్యేక అలంకరణ చేసి, మహ మంగళహారతి, తీర్థప్రసాదం గావించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్, సిద్దలింగేశ్వర స్వాములు తెలిపారు. బాద్రపద మాసం సందర్భంగా ఆదివారం సెలవు కావడంతో బెంగళూరు, తుమకూరు, మధుగిరి, శిర, హిరియురు, చిత్రదుర్గ, చళ్ళకెర, పావగడ,ఉమ్మడి అనంతపురము జిల్లాలు, తెలంగాణ, తమిళనాడు తదితర ప్రాంతాలనుంచి భక్తులు వచ్చి స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపించి శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శిం చుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అధికసంఖ్యలో భక్తులు రావడం తో హేమావతి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# శ్రీ కుంటెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, సెప్టెంబర్ 22,మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు మండలం, మరకుంటపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ కుంటెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హాజరయ్యారు. ఎస్సీ కాలనీ వాసులు, గ్రామప్రజలు ఎమ్మెల్యే రాజుకు ఘన స్వాగతం పలికారు.శ్రీ దేవికి ప్రత్యేక పూజలు జరిపించి మహమంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేకుశాలువాకప్పి,పూలమాలవేసిఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమం లో పుట్టపర్తి టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సాకే యశోద , మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,నాయకులు హనుమంతప్ప, కుళ్లాయప్ప, బావ య్య, రాయుడు, రంగప్ప, సంజీవ్, నరసింహ, చెన్న రాయుడు, పెద్దన్న, వెంకట్రాముడు, రామాంజనేయులు, ఈశ్వరెడ్డి,ఎస్సీ కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





కళ్యాణదుర్గం సెప్టెంబర్ 22 మనంన్యూస్ : కళ్యాణదుర్గం మండలం తిమ్మగానపల్లి గ్రామంలో న్యాయవాది బీ టీ రామాంజనేయులు కుమారుని జన్మదిన వేడుకల్లో పాల్గొని బీటీ విగ్నేష్ వాల్మీకి ను ఆశీర్వదించిన డాక్టర్ తలారి రంగయ్య ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పే స్వామి మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్ మాజీ సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ ములకనూరు తిమ్మరాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం వెంకటేశులు లాయర్ హను మంత రెడ్డి తలారి సత్తి ఆత్మకూరు మాజీ జెడ్పిటిసి మధు ఎర్రంపల్లి కృష్ణమూర్తి సోమశేఖర్ కంబదూరు డాక్టర్ బొమ్మయ్య లాయర్ రామాంజనేయులు పట్టాభి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కనివిని ఎరుగని రీతిలో వినాయక నిమజ్జనం వేడుకలు

– జన సంద్రమైన అమరాపురం పట్టణం



**అమరాపురం, సెప్టెంబర్ 22,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం పట్టణంలో శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి, హిందూ మహ గణపతి ఉత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం నిమజ్జనం వేడుకలు కనివిని ఎరుగని రీతిలో నిర్వహించడం విశేషం. వినాయక చవితి పండుగా సందర్భంగా హిందూ మహాగణపతి ఉత్సవాల్లో భాగంగాప్రతిష్టించినమహా గణపతికి 16రోజులుగా రోజువారీ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం మధ్యాహ్నం నుంచి పట్టణ పురవీదుల్లో వినాయక నిమజ్జనం వేడుకలకు ఈ ప్రాంతంనకు చెందిన వారేకాక పక్క రాష్ట్రమైన కర్నాటక నుంచి భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడంతో అమరాపురం పట్టణం జనసంద్రం కావడంతో వాహనాలు రాక పోకలు, పాదచారులు నడక పూర్తిగా స్తంభించి పోయింది. కేరళ కు చెందిన యువతీ, యువకులు నృత్యప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. వినాయక నిమజ్జనం సందర్భంగా చేపట్టిన స్వామి వారి ప్రసాదంనకు భక్తులు బారులు తీరారు. గతంలోనేఅమరాపురం చరిత్రలోనే ఎన్నడూకూడా లేనివిదంగా వేలాదిమంది నిమజ్జనం వేడుకల్లో పాలు పంచుకోవడం విశేషం.





# రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఆదివారం జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# నగరీకరణ ఆధునిక అంశాలపై అనంత మేయర్‌కు ఢిల్లీ సదస్సుకు ఆహ్వానం

**అనంతపురం సెప్టెంబర్ 22**
**మనం న్యూస్ ప్రతినిధి :**

నగరీకరణ, ఆధునిక అంశాలపై సోమవారం ఢిల్లీలో జరుగబోవు అర్బన్ అప్డేట్ కాన్క్లేవ్ సదస్సుకు అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం కు ఆహ్వానం అందింది. శనివారం రాత్రే ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.నగరాల్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, రాబోవు రోజుల్లో చేపట్టబోవు నగర ఆధునికీకరణ అంశాలపై కాన్క్లేవ్ సదస్సులో చర్చించడం జరుగుతుంది.ఆల్ ఇండియా ఇన్సిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో ఈనెల 23న ఢిల్లీలోని ఇండియా హాబిటేట్ సెంటర్లో సమావేశం నిర్వహిస్తున్నారు. నగరాలు,పట్టణాల్లో గత పదేళ్లలో సాధించిన అభివృద్ధి ఫలాలను 10 సంవత్సరాల గొప్పతనాన్ని సదస్సులో వివరించడానికి అనంతపురం మేయర్ కు అవకాశం లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన పలు అంశాల్లో నిష్ణాతులు, నిపుణులైన పండితులతో జ్ఞానయుక్తమైన ప్రసంగాలను సదస్సులో ఇవ్వనున్నారు. పట్టణ వ్యవహారాలు, పర్యావరణం,




శీతోష్ణస్థితిలో మార్పు, స్థిరమైన అభివృద్ధి తదితర విషయాలకు సంబంధించిన అనేక అంశాలను క్రోడీకరించి నిష్ణాతులు కీలకోపాన్యాసం చేయనున్నారు.నగర మేయర్లు, మునిసిపల్ కమిషనర్లు, విద్యావేత్తలు, పాత్రికేయులు తదితర విధాన నిర్ణేతలను గుర్తించారు. ప్రస్తుతము రాబోవు రోజుల్లో నగరాలు ఎదు ర్కొంటున్న సవాళ్లను నిపుణులు అంతా కలిసి అంచనా వేస్తారు. సదస్సు వల్ల రాబోవు రోజుల్లో స్థిరమైన నగర,పట్టణ ప్రాథమిక సౌకర్యాలు పెంపొందించడం, పరిస్థితు లకు అనుగుణంగాపాలన,ఆయా ప్రాంతాల్లోని సంస్కృతి సాంప్రదాయాలను మరింత పటిష్టం చేయడమే ధ్యేయంగా సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. అనంతపురం అభివృద్ధికి రాబోవు కాలంలో చేపట్టే అంశాలపై అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం తెలియజేస్తారు. అనంతపురం నగరంలో జరిగినటువంటి అభివృద్ధి నగరానికి అవసరమైన సౌకర్యాలను రాబోవు రోజుల్లో చేపట్టే అంశాలపై స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవడానికి ఇలాంటి సదస్సులు దోహద పడగలవని మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. ఢిల్లీలో జరుగు సదస్సుకు పాల్గొనడానికి తనకు అవకాశం రావడం ఇది అనంతపురం నగర ప్రజలకు దక్కిన అవకాశంగా భావిస్తున్నానన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన మేయర్లు, ఎందరో నిపుణులకు ఇందులో మాట్లాడేందుకు అవకాశం రాగా మేయర్ ల నుంచి తనకు అవకాశం దక్కడం తన అదృష్టమన్నారు. ఆయా ప్రాంతాల్లోని మెట్రో నగరాలు, ఇతర నగరాలు ఏ విధంగా అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయో తెలుసుకోవడానికి తనకు మంచి అవకాశం లభించిందన్నారు.

# ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు




**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** రాప్తాడు శాసనసభ సభ్యురాలు పరిటాల సునీతమ్మ, పరిటాల రవీంద్ర తనయుడు ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో మండల కేంద్రమునందుఉన్నబస్టాండుఆవరణంలోభారీకేకునుకట్ చేసి బాణాసంచాలు కాల్చిసంబరాలుజరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు,పరిటాలఅభిమానులు,తెలుగుమహిళలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకుఆటల,పాటీలు,చిత్రలేఖనం నిర్వహణ



**కళ్యాణదుర్గం టౌన్ మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్టి, ఎస్సీ,బి.సి. హాస్టల్ ఆవరంణలో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ దివ్యాంగులతోకలిసి సమావేశం నిర్వహించారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ ఈనెలలలో 29నుంచి రేపునెల అక్టోబర్ 29 వరకు ఆటలపోటీలు, చిత్రలేఖనం, ట్రైసైకిల్ చెస్, క్యారమ్స్, ముగులుపోటీలు సాంగ్స్, పోటీలు నిర్వహించబడును వయస్సు18,నుంచి 29వయస్సుగల దివ్యాంగులు, దివ్యాంగురాళ్ళు హాజరు కావచ్చుని, వచ్చి తమ ప్రతిభను నిరుహిం చుకోవాలని ఈలాంటి పోటీల్లో పాల్గొనడంవల్ల మనస్సు ప్రశాంతంగా ఉస్సాహం, పెరిగితాయిని తెలిపారు ఈకార్యక్రమంలో ముఖ్య అధితులు,కళ్యాణ్‌దుర్గంతాసిల్దార్‌సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టరు పాల్గొంటారు ఆసక్తిగలవారుఈఫోన్‌నెంబర్:7997199043,99854 87981, సంపదించండి హరితదివ్యాంగులసేవాసమితిరాష్ట్రఅధ్యక్షుడు, బి. మోహన్ నాయక్



**గోరంట్ల సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలో ఆదివారం ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో రంగ మహల్ కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మాజీ మైనారిటీ కార్పోరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ సోదరుడు రహ్ మతుల్లా కుమారుడు ఇర్షాద్ వివాహవేడుకలు బంధుమిత్రులతో ఘనంగా జరిగాయి.అదేవిధంగా గోరంట్ల పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖధీర్ కుమార్తె తసీన వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ రెండు వివాహ వేడుకలకురాష్ట్ర మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ భర్త శ్రీ చరణ్ రెడ్డి స్థానిక వైసీపీ నాయకులతో కలసిహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# గుంతకల్లు రైల్వే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**గుంతకల్లు సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనుల్లో భాగంగా గుంతకల్లు రైల్వే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదివారం గుంతకల్లు ఎమ్మెల్యేగుమ్మనూరు జయరాం , అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ,గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు లోని రైల్వే డీ ఆర్ ఎం కార్యలయంలో డిఆర్‌ఎం మర్యాద పూర్వకంగా కలిసి రైల్వే కి సంబంధించిన పనుల గురించి చర్చించి రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బి.ఎస్ కృష్ణారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, నాయకులు ముస్టూరు భాస్కర్, బిజెపి నాయకులు వనగుంది విజయలక్ష్మి, కొట్టాల సురేష్ నాయుడు పాల్గొన్నారు.





# బీజేపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ఆమడగూరు సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** మండలపరిధిలో కస ముద్రం లో ఇంటింటా తిరుగుతూ ఆంధ్రప్రదేశ్‌లో నరేంద్రమోడీ గారు ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయడం జరిగింది ప్రజలలో బీజేపీ పార్టీ మీద విశేష స్పందన వస్తుంది మహిళలలో మోడీ గారి పై మంచి అభిప్రాయం ఉంది ఈ కార్యక్రమం లో బీజేపీ మండల్ అధ్యక్షులు ఇందుకూరి సురేంద్రారెడ్డి, కిసాన్ మోర్చారాష్ట్ర ఆర్గానిక్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, తిప్పన్న, మస్తాన్ ప్ప, శివప్ప, బాబూసాబ్, శీనా నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటికి మహాలక్ష్మిగా భావించే...కూతుర్ల దినోత్సవం



**గోరంట్ల సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** సెప్టెంబర్‌లోని నాల్గవ ఆదివారం అంతర్జాతీయ కుమార్తెల దినోత్సవంగా జరుపుకుంటారు. ఇంటికి మహాలక్ష్మిగా భావించే కూతుర్ల దినోత్సవం.. సెప్టెంబర్‌లోని నాల్గవ ఆదివారం అంతర్జాతీయ కుమార్తెల దినోత్సవంగా జరుపుకుంటారు. ఒకప్పుడు కొంత మంది కూతురు పుడితే అపశకునంగా భావించి చిన్న చూపు చూసి వారిని ఇంటికే పరిమితం చేసేవారు. అలాగే ఆడపిల్ల బయటకు వెళ్లకూడదని.. మగవారికంటే తక్కువగా చూసేవారు. అంతేకాకుండా అమ్మాయికి ఇష్టం వచ్చిన పనులు చేయనిచ్చేవారు కాదు. ఆమె ఎలా ఉండాలన్నా ఇంట్లో వాళ్లు సమాజానికి భయపడి కట్టుబాట్లతో బలి చేసే వారు. ఇష్టమైన బట్టలు వేసుకోకుండా సంప్రదాయంగా ఉండాలని కట్టుబాటు పెట్టేవారు. అయితే, ప్రస్తుతం టెక్నాలజీ పెరగడంతో కొన్ని కుటుంబాల్లో మార్పులు వస్తున్నాయి. సమాజంలోనూ స్త్రీ, పురుషులకు సమాన హక్కులు వచ్చాయి. అమ్మాయిలు కూడా వారికి నచ్చినట్టు ఉంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ కుటుంబాన్ని పోషించే రోజులు వచ్చాయి. అలాగే కొందరు కూతురిని ఇంటికి మహాలక్ష్మిగా భావించి.. ఆ అమ్మాయిని అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. ఆమెకు నచ్చిన పనిని చేయిస్తున్నారు. మరి కొంత మంది మాత్రం పాతకాలపు కట్టుబాట్లను పాటిస్తూ కూతురిని భారంగా చూస్తున్నారు. కన్నామా ఏదోలాగ పెంచామా పెళ్లి చేసి అత్తారింటికి పంపించడంతో చేతులు దులుపుకుంటున్నారు. బాధ్యతలు మరిచిపోయే తమ బిడ్డ ఏం చేయాలనుకుంటుందో ఎలా ఉండాలనుకుంటుందో ఆమెతో ప్రేమగా మాట్లాడ లేక పోతున్నారు. కూతురిని తల్లిగా భావించిన వాళ్లు కొందరైతే.. ఆడపిల్ల అని తెలియగానే చెత్త కుప్పల్లో పడేసే వారు ఎక్కువయ్యారు. ఇంకా కొందరు తండ్రులు మాత్రం ఏకంగా కూతురి మీదనే అత్యాచారం చేసి ఈ బంధానికే కలంకం తీసుకువస్తున్నారు. ఈనాటికీ, కొన్ని సంస్కృతులు ఆడపిల్లలను భారంగా చూస్తున్నాయి. ఆడపిల్లను భారంగా భావించే సంప్రదాయాలను తొలగిం చడంలో ఈ వేడుక సహాయపడుతుంది. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పటికీ ఈ సంప్రదాయాలను పాటిస్తున్నాయి. అంతర్జాతీయ డాటర్స్ డేను మొట్టమొదటి సారి అమెరికాలో 1932లో తీసుకువచ్చారు. ఆ తర్వాత ఒక్కో దేశంలో ఒక్కో రోజును జరుపుకోవడం ప్రారంభించారు. భారత దేశంలో మాత్రం దీనిని 2007లో సెప్టెంబర్ నాల్గవ ఆదివారం జరుపుకుంటారు. అసలు దీనిని ఎందుకు తీసుకు వచ్చారంటే తల్లిదండ్రులకు కూతురిని ఎలా




పెంచాలో అవగాహన తీసుకు వచ్చేందుకు ఈ డేను తీసుకువచ్చారు. సాంస్కృతిక, సామాజిక వ్యక్తిగత విశ్వాసాలపై ఆధారపడి, వేర్వేరు వ్యక్తులు వివిధ కారణాల కోసం కుమార్తెల దినోత్సవాన్ని జరుపుకోవచ్చు. బాలికలకు అదనపు అవకాశాలను ప్రోత్సహిస్తుంది. బాలికలు వారి లింగం ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా బాధ పడుతున్న లింగ అసమతుల్యతపై అవగాహనను పెంచుతుంది. ఆరోగ్య సంరక్షణ, చట్టపరమైన హక్కులు, పోషకాహారం, వివక్షకు వ్యతిరేకంగా రక్షణ, మహిళలపై హింస బలవంతపు బాల్య వివాహాలు అసమానత ఉన్న ప్రాంతాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఈ రోజు మార్కింగ్, అభివృద్ధి విధానం, ప్రోగ్రామింగ్, ప్రచారం పరి శోధనలలో ఒక ప్రత్యేక సమూహంగా బాలికలు, యువతుల విజయవంతమైన ఆవిర్భావాన్ని ప్రతిబింబిస్తుంది.

# నడిమివంక, మరువవంక పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రామానాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి వినతి



**అనంతపురం సెప్టెంబర్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** నగరంలోని నడిమి వంక, మరువవంకల పునర్మిణానికి నిధులు మంజూరు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఆదివారం అనంతపురంకు విచ్చేసిన మంత్రి నిమ్మల రామానాయుడును నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కలసి ఆయనకు వినతిపత్రం సమర్పించారు. భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా ఈ వంకల కారణంగా నగరంలోని పలు కాలనీలు నీట మునుగుతున్నాయన్నారు. వంద లాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మూడు ప్రాంతాల్లో కాల్వల పునర్నిర్మాణానికి 124 కోట్లు అవుతుందని అంచనా రూపొందించడం జరిగిందన్నారు. వీటికి సంబ ంధించి ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చాయన్నారు. వెంటనే నడిమి వంక, మరువవంకల పునర్మించడానికి నిధులివ్వాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రిరామానాయుడుత్వరలోనేనిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.





కళ్యాణదుర్గం సెప్టెంబర్ 22 మనంన్యూస్ :
మన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా మన ఎమ్మెల్యే ఆమిలీలేని సురేంద్రబాబు మన 19వ వార్డు సచివాలయం సిబ్బంది నవీన్ పర్వీన్ మేడం రాము సార్ మన టిడిపి నాయకులు అందరూ కలిసి ప్రతి గడపగడపకు ప్రతి ఇంటికి వెళ్లి వంద రోజులు లో చేసిన కార్యక్రమాలు పథకాలు మన ఎమ్మెల్యే సురేంద్రబాబు చేసిన సేవలు ప్రతి ఒకరికి కార్యక్రమాలు వివరించడం జరిగినది 19వ వార్డు ప్రజలు చాలా మంచి ప్రభుత్వం సర్వీస్ చాలా బాగుంది ఇంకా ముందు ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని హర్షం వ్యక్తం చేశారు డ్రైనేజ్ సమస్య విపరీతంగా ఉంది దాన్ని క్లియర్ చేయవలసిందిగా ప్రజలందరూ కోరుతున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిడిపి నాయకులు కునే సాయినాథ్ వాల్మీకి మహేష్ వాల్మీకి శ్రీరాములు వాల్మీకి రమేష్ నేసే మారుతి వాల్మీకి మహానంద తదితర టిడిపి కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# తిరుమల లడ్డు పవిత్రతపై ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశం




**గుంతకల్లు సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** తిరుమల లడ్డూపై వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తిరుమల లో లడ్డు తయారీ కల్తీ పదార్థాల వాడక అంశంపై ఆదివారం గుత్తి పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రజలందరితో కలసి మాజీ ఎమ్మెల్యే మధుసుదన్ గుప్తా, సోదరుడు శ్రీహరి గుప్తా, శ్రీ సాయి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, గౌతమపురి ఉత్సవ కమిటీ, హిందూ ఆలయ కమిటీ సభ్యులు, హిందూకులసంఘాలు, భజనభక్తమండలి, విశ్వహిందూపరిషత్తు, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం, బజరంగ్ దళ్ సభ్యులు ఈ సమావేశంలో చర్చలు జరిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల ర్యాక్‌ల వితరణ

**ధర్మవరం సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** పట్టణంలోని కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి గతంలో బోధన, బోధనేతర సిబ్బంది కలసి ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్ రెడ్డి సమక్షంలో 7 పెద్ద ఇనుప ర్యాక్ లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2021-2023 కాలంలో కళాశాలలోపని చేసిన బోధన , బోధనేతర సిబ్బంది కలసి దాదాపు 28వేల రూపాయల విలువ చేయు 7 పెద్ద ఐరన్ ర్యాక్ లను వితరణ చేశారన్నారు. విద్యార్థులలో పుస్తక పఠనాభిలాషను ప్రోత్సహించాలన్నఉద్దేశ్యంతోకళాశాలస్థాయినుండేవివిధరకాల పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన పుస్తకాలను అందుబాటులోఉంచేందుకు అనువుగా ఈ ర్యాక్‌లు ఉపయోగ పడుతాయన్నారు. వితరణచేసినవారికికృతజ్ఞతలు తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.



# తాళం వేసిన ఇంట్లో చోరీ

నాలుగున్నర తులాల బంగారం, రూ.3,50,000 నగదు అపహరణ - వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు

**ధర్మవరం సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** పట్టణములోని లక్ష్మీచెన్నకేశవపురంలోని ఓ ఇంటిలో శనివారం అర్ధరాత్రి సమయంలో చోరీ జరిగింది. నాలుగున్నర తులాల బంగారము, మూడు లక్షల 50 వేల రూపాయలు నగదు చోరికి గురైంది. దోచుకుని వెళ్లారు. పట్టణ శివార్లలోని ఎల్సికేపురంలో నివాసముంటున్న బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం పులివెందులలోని భైరవ స్వామి ఆలయానికి వెళ్లారు. ఇంటికి తాళం వేసిన విషయాన్ని గమనించిన దొంగలు అర్ధరాత్రి ఇంటి తాళాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి బీరువాను పగలగొట్టి అందులోని నాలుగున్నర తులాల బంగారం, మూడు లక్షల 50 వేల రూపాయల నగదుతో పాటు బాత్రూం లో అమర్చిన ఇన్వర్టర్ ని కూడా ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం చుట్టుపక్కల వాళ్ళు ఇంటి తాళం పగలగొట్టిన విషయాన్ని గమనించి ఇంటి యజమాని బాబుకు ఫోన్ చేసి తెలిపారు. హుటా హుటిన ఆయన పులివెందుల నుంచి ధర్మవరంకు చేరుకొని ఇంటిలో జరిగిన తీరును పరిశీలించి, టూ టౌన్ సిఐ రెడ్డప్పకు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం వచ్చి వేలిముద్రలను సేకరించారు. ఇంటి యజమాని బాబు ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# ఘనంగా మాల పున్నమి వేడుకలు

చౌడేశ్వరి అమ్మవారికి బోనాల సమర్పించిన మహిళలు





**ఆమడగూరు, సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మాల పున్నమి వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. ఆదివారం ఉదయమే మహిళలు ఉపవాసంతో చౌడేశ్వరి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మాల పున్నమి పండగను పురస్కరి ంచుకుని ఇంటింటా ఎంతో భక్తిశ్రద్ధలతో పండగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఇంటిల్లిపాది మాల పున్నమిని జరు పుకుంటే ఆ ఏడాదంతా ఆరోగ్యవంతులుగా ఉంటారని నమ్మకం ఈ కార్యక్రమంలో చలపతి, మునికృష్ణ, నాగరాజు,సుందరయ్య,శివన్నఆదినారాయణ రమణ నరసప్ప అంజి సరస్వతి, ఓబులమ్మ,సుబ్బమ్మ అంజనమ్మ నారాయణమ్మ జయమ్మ నరసమ్మ సుజాతమ్మ ఈశ్వరమ్మ సుకన్య శాంతమ్మ శంకరమ్మమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సింగనమల మండల సర్వేయర్ బదిలీ

**సింగనమల సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా సింగనమల మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులు ఆత్మకూరు మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సింగనమల మండల సర్వేయర్‌గా శ్రీ సత్యసాయి జిల్లా. కనగానపల్లి మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం స్టీఫెన్ వర కుమార్ ను నియమించారు. గార్లదిన్నె మండల కేంద్రంలో సచివాలయం-1 నందు విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న ఈ వెంకటమ్మ బదిలీపై సింగనమల మండలం ఉల్లికల్లు సచివాలయం విఆర్ఓగా నియమించారు.

# ధర్మవరానికి మరమగ్గాల పర్యవేక్షణ అధికారి నియామకం

**ధర్మవరం సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** పట్టు, చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి గాంచిన ధర్మవరానికి మరమగ్గాల పర్యవేక్షణ అధికారిగా బిజయ్యను నియమితులైనట్లు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు తెలిపారు.ధర్మవరంలో మరమగ్గాలను నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ధర్మవరం ముఖ్య కేంద్రంగా బిజయ్య ఉంటారన్నారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మఆదేశంమేరకుబిజయ్యనియామకంజరిగిందనితెలిపారు. పవర్లూమ్స్ సమస్యలు, పవర్ లూమ్స్ రిజర్వేషన్ చట్టం ఉల్లంఘన, వయలేషన్ గురించి బిజయ్య సెల్ నెంబర్‌కు 7396034586కు సమాచారం అందించవచ్చా న్నారు.ఈఅవకాశాన్నిచేనేతలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి గంగాధర

**డి. హిరేహాల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల పరిధిలోని మురడి గ్రామం నందు అనారోగ్య కారణంగా హెచ్. తిమ్మప్ప మరణించాడు. విషయం తెలుసుకున్న మురడి ఎంపీటీసీ గంగాధర మృతుని పార్థవదేహాన్ని సందర్శించి పూలమాలవేసి మృతుని కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలిపి తనవంతుగా ఆ కుటుంబానికి 5 వేల రూపాయలు చేయూతను అందించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తిమ్మప్ప మరణం ఎనలేనిది, కాబట్టి టిడిపి పార్టీ మీకు ఎల్లవేళలా మీకు మీ కుటుంబానికి అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా కుటుంబానికి అండగా నిలబడతానని కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు.



# వికటించిన ఇంజక్షన్ : విద్యార్థికి అనారోగ్యం

కారకులైన డాక్టర్ పై విచారణ చేపట్టిన డిఎంహెచ్ఓ - మెమో జారీ

**అనంతపురం. సెప్టెంబర్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** నగరంలోని సంగమేష్ నగర్‌లో తన ఇంటి వద్దనే చికిత్సలు అందిస్తున్న విశ్రాంత వైద్యురాలు సుహాసిని వద్దకు దగ్గర్లోనే ఉంటున్న కళ్యాణదుర్గం మండలం మానిరేవు గ్రామంకు చెందిన విద్యార్థి ప్రవీణ్ కుమార్(21) జ్వరంతో వైద్య చికిత్స కోసం వెళ్లగా ఇంజక్షన్ వేయగా అది వెంటనే వికటించి ఇన్ఫెక్షన్ అయ్యి కాలు దెబ్బతినట్లు వివిధ మాధ్యమాల ద్వారా డి ఎం హెచ్ ఓ కు తెలియడంతో వెంటనే డి. ఎం. అండ్. హెచ్.ఓ ఈ.బి. దేవి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం స్థానిక మాధురి ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని డి.ఎం. అండ్. హెచ్.ఓ ఈబి. దేవి పరామర్శించి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర పూర్తి విషయాలు తెలుసు కోవడం జరిగింది, అనంతరం మాధురి ఆసు పత్రిలోచికిత్సలు అందిస్తున్న డాక్టర్ మాధవరావుని కలిసి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. అనంతరం విద్యార్థి అనారోగ్యానికి కారణమైన డాక్టర్ సుహాసిని ఇంటి వద్దకు వెళ్లి జరిగిన విషయాలపై విచారణ చేపట్టారు.వెంటనే డాక్టర్ సుహా సిని కి మెమో అందజేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. వైద్యురాలి వివరణ అనంతరం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని డిఎంహెచ్ఓ తెలియజేశారు. విద్యార్థి ఆరోగ్యం కోసం తక్షణ చర్యగా మాధురి ఆసుపత్రి లో వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చు మొత్తాన్ని భరిం చాలని ఆదేశించగా అందుకు వారు అంగీకరించారు, ప్రస్తుతం చికిత్సలు అందిస్తున్న మాధురి ఆసుపత్రి డాక్టర్ మాధవరావు విద్యార్థి ఆరోగ్యం పట్ల భరోసా ఇచ్చారు.ఇప్పటికే శస్త్ర చికిత్సలు జరిపినట్టు తొందరలో విద్యార్థి కోల్కొంటాడని డాక్టర్‌తెలియపరిచారు.అయితేవిద్యార్థి అనా రోగ్యానికికారణమైనడాక్టర్ సుహాసినిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని డిఎంహెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపారు, అలాగే ఏ డాక్టర్ అయినా డీఎంహెచ్ఓ అనుమతి లేనిదే వైద్య చికిత్సలు అందించడానికి వీల్లేదన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి డాక్టరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డి.ఎం.అండ్ హెచ్. ఓ.సూచించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

లారీ..కారు ఢీ..నలుగురు యువకులు మృతి

**అనంతపురం సెప్టెంబర్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అనంతపురం నగరానికి చెందిన నలుగురు పుట్టినరోజు వేడు కలకని కారులో వెళ్లి తిరిగి వస్తుండగా కారును లారీ ఢీకొంది.ప్రమాదంలో నలుగురు యువకులు సంఘటన స్థలంలోనే చనిపోయారు. ఒక్క ఘటన నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. బుక్కరాయ సముద్రం మండలం దెయ్యాలకుంటపల్లి దగ్గర ఈ ఘటన చోటు చేసుకుంది..ప్రమాదంలో మృతి చెందిన నలుగురు యువకులు అనంతపురంకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఈ ఘటన జరిగిందా?లేక యువకులే మద్యంసేవించి కారు నడిపారా? అన్నది పోలీసుల దర్యాప్తులో తెలాల్సి ఉంది.

# నీటిపారుదలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రినిమ్మల రామానాయుడు



**అనంతపురం. సెప్టెంబర్ 22 మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.- ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాయలసీమలో ఆఖరి ఎకరా వరకు సాగు నీరు, తాగునీరు అందించాలనే ఆలోచనలో భాగంగా హంద్రీనీవా ప్రాజెక్టు పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో ముందుకు వెళ్తున్న ఇరిగేషన్, ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లాయన్నారు. రాయలసీమలో హంద్రీ నీవా, గాలేరు నగరి, తెలుగు గంగ టీడీపీ హయంలో ఏర్పడ్డాయన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖకు కేవలం 49 కోట్లు బడ్జెట్ కేటాయించారని, అందులో ఖర్చు చేసింది కేవలం రూ.31 కోట్లు మాత్రమేనన్నారు. మొత్తం 12 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం 2.2 శాతం ఇచ్చారన్నారు. రాయలసీమ బిడ్డగా ఈ ప్రాంతానికి ఏ సీఎం చేయనంత ద్రోహం జగన్ చేశారన్నారు. హంద్రీనీవాకు టీడీపీ ప్రభుత్వంలో రూ.4,200 కోట్లు ఖర్చు చేస్తే గత ప్రభుత్వ హయాంలో కనీసం రూ. 500 కోట్లు ఖర్చు చేయలేదన్నారు. నీటిపారుదలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సీమను సస్యశ్యామలం చేసేందుకు సీమ ప్రాజెక్టులపై దృష్టి సారించడం జరిగిందన్నారు. రాయలసీమలో హంద్రీనీవా కాల్వ సామర్థ్యం 3,850 క్యూసెక్కులు అని, గత పాలకుల తీరుతో 1,800 క్యూసెక్కులు కూడా రావడం లేదన్నారు. ఐదేళ్లు మొద్దు నిద్రలో ఉన్నారన్నారు. వచ్చే ఏడాది సీజన్ కి 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా మెయిన్ కెనాల్ విస్తరణకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. మెయిన్ కెనాల్ ను వెంటనే విస్తరించి బీటీపీ, పేరూరు, హెచ్ఎన్ఎస్ఎస్ 36వ ప్యాకేజీ, హెచ్.ఎల్.సి, ఎంపిఆర్ డాం, పరిధిలో అన్నింటికీ తాగు, సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువను వరప్రసాదినిగా మార్చేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. తుంగభద్ర డ్యాం 19 గేటు కొట్టుకుపోతే... వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో కన్నయ్య నాయుడు ని పిలిపించి దేశ చరిత్రలో 70 టీఎంసీల నీరు ఉన్నప్పుడే స్టాప్ లాక్ గేట్ పెట్టామన్నారు. సీమ జిల్లాలకు అన్యాయం జరగకుండా పని చేశామన్నారు. ఫ్లడ్ మేనేజ్మెంట్ చేస్తూ... ప్రాజెక్టులు నింపుకుంటూ వస్తున్నా మన్నారు. రిజర్వాయర్లలో ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టి నీరు నిల్వ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు దాదాపు పూర్తి స్థాయిలో నిండాయని, గత ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో నీరు నిల్వ చేయలేక పోయారన్నారు. పోలవరానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాయలసీమ, ఉత్తరాంధ్రకు నీరు తరలించే అవకాశం ఉందన్నారు.